తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి: 03 సంచిక : 5 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి సోమవారం 30-6-2025 పేజీలు : 12 వెల:రూ.5/

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు..

## చార్ ధామ్ యాత్ర నిలిపివేత






కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటే

## తెలంగాణ ఆనవాళ్లు లేకుండా చేయడం..

జై తెలంగాణ అనని వ్యక్తి తెలంగాణ సీఎం..

సాయి చంద్ విగ్రహ ఆవిష్కరణ...

మాజీమంత్రి తన్నీర్ హరీష్ రావు..

వనపర్తి : తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఏనాడు జై తెలంగాణ అని అననోడు నేడు తెలంగాణ సీఎం అయ్యాడని అలాంటి వ్యక్తి తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తానని చెబుతున్నాడని కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం అంటే తెలంగాణను లేకుండా చేయడం అని ఆది ఎవరి వల్ల కాదని మాజీమంత్రి తన్నీర్ హరీష్ రావు(ఝతీఱంష్ట్ర ఝశీ%) అన్నారు. కవి, రచయిత గాయకుడు, మాజీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ 2వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మాజీ రాష్ట్ర గిడ్డంగుల మిగతా 2

భారతదేశం ట్రకోమా

## రహిత దేశంగా ప్రకటించబడింది:

ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశం కంటి వ్యాధి అయిన ట్రకోమా నుండి విముక్తి పొందినట్లు ప్రకటించిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం భారత ఆరోగ్య కార్యకర్తల విజయాన్ని ప్రశంసించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. భారతదేశాన్ని కంటి వ్యాధి అయిన ట్రకోమా నుండి విముక్తి పొందిన దేశంగా డబ్ల్యూహెచ్ఓ ప్రకటించిన విషయాన్ని మీతో పంచుకోవడానికి మిగతా 2

బీఆర్ఎస్ పోయింది.. కానీ

# అవినీతి పోలేదు

నిజామాబాద్: నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలమైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన్ సభ్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని, కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైనట్లు తెలుస్తోందని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ కు ఎంపీ అర్వింద్(%వీూ ాూతీఱఅఱఅ%) పసుపు బోర్డు సాధించారని, పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్ లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్ షా హామీ ఇచ్చారు. నిజామాబాద్ రైతులు పసుపు బోర్డు కోసం 40 ఏళ్ల పోరాటం చేశారని, ఇప్పుడు వారి కలను మోదీ సాకారం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని మంత్రి గుర్తు చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్ లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందని, పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని అభిప్రాయపడ్డారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్ భారత్ ఎక్స్ పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్ లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్ పోర్టు లిమిటెడ్ తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్ దేశాలతో పాటు భవిష్యత్ లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందని అమిత్ షా చెప్పారు. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని, ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్ కు, ప్రపంచానికి తెలిసిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలో నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని వెల్లడించారు. నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా.. మీరే చెప్పండి అని నిజామాబాద్ ప్రజలను అడిగారు. 2026 మార్చి 30లోపు దేశంలో నక్సరిజం అనేదే లేకుండా చేస్తామన్నారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోయి, తర్వగా జన జీవన స్రవంతిలోకి రావాలని అమిత్ షా సూచించారు. ఇప్పటికే 10 వేల మంది నక్సలైట్లు మిగతా 2



# పూరిలో తొక్కిసలాట ఘటన..



కలెక్టర్, పోలీసులపై వేటు

భువనేశ్వర్: జగన్నాథ రథయాత్ర సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కలెక్టర్, పోలీసులపై ఒడిశా ప్రభుత్వం వేటు వేసింది. ఆదివారం ఉదయం పూరిలోని గుండిచా ఆలయం దగ్గర జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయి.. దాదాపు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఖుర్దా జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్, ఎస్పీ వినీత్ అగర్వాల్‌లను బదిలీ చేయాలని ముఖ్యమంత్రి మోహన్ మాఝీ ఆదేశించారు. తొక్కిసలాటకు దారితీసిన నిర్లక్ష్యం క్షమించరానిదని డిసిపి బిష్ణు పాటి, కమాండెంట్ అజయ్ పాధితో సహా ఇద్దరు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు సిఎం మాఝీ అధికారిక ప్రకటనలో తెలిపారు. అలాగే, ఈ ఘటనపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కొత్త కలెక్టర్‌గా చంచల్ రాణాను సిఎం మాఝీ నియమించారు. ఇక, అగర్వాల్ స్థానంలో ఎస్టీఎఫ్ డీఐజీ పినాక్ మిశ్రా పూరి ఎస్పీగా నియమితులయ్యారు

**పూరీ జగన్నాథ రథయాత్ర**

**తొక్కిసలాటపై రాహుల్ గాంధీ స్పందన -**

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. "పూరీలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు నా మిగతా 2

## విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ



తెదేపా సమావేశానికి

## 15 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు.

సీఎం చంద్రబాబు ఆగ్రహం

అమరావతి: తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి గైర్హాజరైన 15మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో



తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## జీరో డోస్!

'ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కు. దానిని నిర్లక్ష్యం చేయడమంటేరేపటి ప్రమాదాలకు పునాది వేయడమే' అంటారో ఆరోగ్యవేత్త. పిల్లలకు సమయానికి రోగ నిరోధక టీకాలు వేయించాలి. నిర్దిష్ట సమయంలో నిర్దీత వ్యాక్సినేషన్ చేయించాలి. తద్వారా 20 రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లల్ని కాపాడుకోగలుగుతాం. బ్యాక్టీరియాల వల్ల కలిగే డిప్తీరియా, పెర్ట్యూసిస్, టెటనస్ (డిటిపి)ల నుంచి ఈ వ్యాక్సిన్ రక్షిస్తుంది. పిల్లలు పుట్టిన వెంటనే అందించే వ్యాక్సిన్లు%ౌ%ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడే రక్షణ కవచాలు. మన దేశంలో 1978లో ఎక్స్‌పాండెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇమ్యునైజేషన్ (ఈపీఐ)గా ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని దశల వారీగా 1989-90 నాటికి దేశమంతా చేపట్టారు. ఈ వాక్సిన్లను ప్రభుత్వాసుపత్రుల్లో, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారు. చిన్నప్పుడు స్కూళ్లలో ఒక క్లాసులో టీకాలు వేస్తున్నారంటే, మరో క్లాసులో వాళ్లు పారిపోయేవారు. జ్వరమొస్తుందని తల్లిదండ్రులు కూడా భయపడేవారు. ఇంత అవగాహనా లోపం వున్నప్పటికీ మసూచి వంటి భయంకరమైన వ్యాధులను నిర్మూలించగలిగాం. 'చిన్నారులకు ఆరోగ్య హక్కు మౌలిక హక్కే. దానిని వాయిదా వేయలేం' అంటారు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి. భారతదేశం ఆరోగ్య రంగంలో అనేక విజయాలు సాధించినా, ఇటీవల వచ్చిన కొన్ని గణాంకాలు కలవర పెడుతున్నాయి. దేశం ఎంతో పురోగతి సాధించిందని చెప్పుకుంటున్నా%ౌ%14 లక్షల మందికి పైగా చిన్నారులకు ఎలాంటి టీకాలు వేయలేదని, 'జీరో డోస్' నమోదైందని ది లాన్సెట్ జనరల్ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా రోగనిరోధకత యత్నాల్లో తీవ్రమైన స్తబ్దత నెలకొందని, ముఖ్యంగా భారత్, ఇతర దక్షిణాసియా దేశాల్లో టీకాలకు దూరంగా వున్న లక్షలాది మంది చిన్నారులు ప్రాణాంతకమైన, నివారించదగిన వ్యాధుల బారిన పడే అవకాశం వుందని ఆ నివేదిక హెచ్చరించింది. 1980-2023 మధ్య వ్యాక్సిన్ అందించడంలో పురోగతి వున్నప్పటికీ%ౌ% 2010 నుంచి ఈ వేగం గణనీయంగా తగ్గిందని అధ్యయనం చెబుతోంది. వలస పాలనలో భారతదేశం అంటురోగాలకు పుట్టిల్లుగా వుండేది. ఆకలి చావులు, అంటువ్యాధులతో లక్షలాదిమంది మృతి చెందేవారు. ఆ స్థాయి నుంచి ఆయుఃప్రమాణాన్ని క్రమంగా పెంచుకోగలిగాం. అయితే, మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో రివర్స్‌లో వెళుతోంది. ఆయుఃప్రమాణం, పేదరికం, సంతోషం, ఆకలి వంటి సూచీల్లో మనం అట్టడుగున వున్నాం. ప్రజలకు అతి ముఖ్యమైన విద్య, వైద్యం ప్రైవేటీకరించడంతో పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నారు. ఇటీవల టీవీలో కొన్ని అడ్వర్టయిజ్‌మెంట్లు తరచూ వస్తున్నాయి. భర్త ఫొటో ముందు నిలబడి%ౌ%'నీకే నువ్వు చచ్చిపోయి హాయిగా వున్నావు. నేను, పిల్లలే ఏడుస్తున్నాం. హెల్త్ ఇన్సూరెన్స్ అన్నా చేశావు కాదు..' అంటూ ఏడుస్తుంటుంది భార్య. ఇంకో దానిలో అనారోగ్యం నుంచి కోలుకున్న ఓ పెద్దాయన%ౌ%'ఫలానా సంస్థలో ఇన్సూర్ చేయబట్టే ఇవాళ్ల నేను ఆరోగ్యంతో బయటపడ్డాను' అంటూ చిరునవ్వుతో ముక్తాయింపు ఇస్తాడు. ప్రజల్ని ఇటువంటి మైండ్‌సెట్‌లోకి తీసుకెళ్లి, వైద్యం ఒక వ్యాపారం, నీ ఇన్సూరెన్స్ నువ్వు కట్టుకో, నీ ఆరోగ్యం బాధ్యత నువ్వే చూసుకో అని ప్రభుత్వాలు చెప్తున్నాయి. వ్యాక్సిన్ మహత్తరమైన శాస్త్రీయ పరిశోధన. ప్రజల్ని గడగడ వణికించిన అనేక జబ్బులకి వ్యాక్సిన్‌లు రావడం వల్ల శిశుమరణాలను గణనీయంగా తగ్గించగలిగాం. ప్రభుత్వాలు దీన్నొక ఉద్యమంగా అయితే, ప్రభుత్వం ప్రజారోగ్యం బాధ్యత నుంచి పూర్తిగా వైదొలగడం వల్లే కరోనా సమయంలో దేశం లక్షలాది చావులను చూసింది. ఒకప్పుడు వ్యాక్సిన్‌ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే 60 శాతం వరకూ భారత్ ఉత్పత్తి చేసింది.

# తెలంగాణ ఆనవాళ్లు లేకుండా చేయడం..

మొదటి పేజీ తరువాయి

సంస్థ చైర్మన్ రజిని సాయి చంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి చంద్ విగ్రహ ఆవిష్కరణ బహిరంగ సభకు ఆయన హాజరు అయ్యారు. ముందుగా మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి సాయి చంద్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సాయి చంద్ ను ఎప్పుడు గాయకుడిగా చూడలేదు ఒక కుటుంబ సభ్యుడు నా తమ్ముడిగా చూసుకున్నానని ఇంత చిన్న వయసులో మన అందర్నీ విడిచిపెట్టి వెళ్లడం బాధాకరమన్నారు. సాయి చంద్ కవి, గాయకుడు ఒక ఉద్యమకారుడు తెలంగాణలోని ప్రజలందరి మనసులో నిలిచిపోయాడన్నారు. సాయి చంద్ ఒక మాట ఒక తూట పాట తూట పేలుతుండే ఆది ఏ పాట అయిన సరె గుండెను సముద్రం చేయగలిగించే ఒక్క సాయిచంద్ కే స్వంతం. రాతి బొమ్మలోనే పాట సాయి ఎన్ని సార్లు పాడితే అన్ని సార్లు నా కండ్లలో నీళ్లు తిరిగేవి. డాక్టర్ అంబేద్కర్ మీద పాడిన ప్రతి పాట కండ్లకు కట్టినట్లు ఉండేదని గుర్తుకు చేసుకున్నారు సాయి చంద్. మూడు సార్లు జైలుకు పోయిన ఏనాడు బాధపడలేదు ఆనాటి సమైక్యాంధ్ర వాళ్లు ఎన్ని అఫర్లు ఇచ్చిన తలవొగ్గలే, లాఠీ దెబ్బలు, తుపాకీ పెట్టిన, పదవులు అఫర్లు పెట్టిన నా పార్టీ బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం సాధించడం లక్ష్యం అని కేసిఆర్ వెంట నిలబడిన అసలైన ఉద్యమ కారుడు సాయి చంద్ అని ఆయన గుర్తు చేశారు. కొందరు తొందరగా మెట్లు ఎక్కాలని, పదవులు కావాలని పార్టీలు మారుస్తుంటారు రంగులు మారుస్తుంటారు కానీ సాయి నిజాయితీ గా పని చేసేవాడన్నారు. జై తెలంగాణ అనని వ్యక్తి ఈరోజు తెలంగాణ కు ముఖ్యమంత్రి అయ్యాడని ఈరోజు సాయి చంద్ ఉండివుంటే గుండె ఎంత భాద పడేదో నన్నారు. ఒక్కనాడైన అన్నాడా రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని ఈనాడు ఎం అంటున్నాడు కేసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాను అని అంటున్నాడు కేసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం అంటే తెలంగాణ ఆనవాళ్లు లేకుండా చేయడం. కేసిఆర్ అంటే ఉద్యమం, అభివృద్ధి, సంక్షేమం. కేసిఆర్ ను ఇన్ని మాటలు అంటుంటే మనం ఊరుకుని ఉన్నాం సాయి చంద్ బతికి ఉండి ఉంటే భూమి దద్దరిల్లేలా పోరాటం చేసేవాడు ఎన్ని పాటలు పాడేవాడన్నారు. మొన్న బిఆర్ఎస్ రజతోత్సవం జరుపుకున్నాం ఆ సభలో వేదిక పైన ఉన్నప్పుడు నా పక్కవాళ్ళతో సాయి చంద్ లేని లోటు కనిపిస్తుందని నేను జ్ఞాపకం చేసుకున్నానని ఆయన గుర్తు చేసారు. సాయి చంద్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం అంటే నా గుండె బరువు ఎక్కువుతుంది. ఇంత చిన్న వయసులో సాయి మనల్ని వదిలిపోవడం చాలా బాధాకరం. కష్టాన్ని నమ్ముకొండి ఉన్నత స్థానానికి ఎదగాలని సాయి చంద్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారుభర్త ఆశయాల కోసం రజని ముందుకు పోతుందని మీ కుటుంబానికి ఎల్లపుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారుజై తెలంగాణ ప్రభుత్వం పోయింది నై తెలంగాణ ప్రభుత్వం వచ్చింది...తెలంగాణ మలి దశ ఉద్యమం తరువాత జై తెలంగాణ ప్రభుత్వం వచ్చిందని అలాంటి జై తెలంగాణ ప్రభుత్వం పోయిందని ఇప్పుడు నై తెలంగాణ ప్రభుత్వం వచ్చిందన్నారు. సిద్దిపేట కోడి కూత సాయి చంద్..సిద్దిపేట కోడి కూత సాయి చంద్. అంటే ఏందో అనుకుంటారా సిద్దిపేట ప్రజలు సాయిచంద్ పాటతోనే నిద్రలేస్తారు. తడి పొడి చెత్త మీద పట్టణం మొత్తం క్లీన్ చేయాలనీ ఆలోచిస్తున్న సమయంలో సాయి వచ్చి నాతో మాట్లాడి ఒక పాట రూపంలో ఇస్తే దానిని మున్సిపాలిటీ ట్రాక్టర్లకు పెట్టిన ఉదయం 5 గంటలకు ప్రజలతో పాటు నేను ఎప్పుడైనా సిద్దిపేటలో ఉన్న సమయంలో సాయి పాట నా చెవిలో వినిపిస్తూనే ఉంటుందని అందుకే సిద్దిపేట కోడి కూత సాయి చంద్ అని ఆ పాట వినప్పుడల్లా చాలా భాద అనిపిస్తుంది. ప్రతి సామాజిక అన్ని కార్యక్రమాలో సాయి పాట వినిపిస్తూనే ఉంటుంది. సాయి ఆలోచనలు, ఆశయాలను సాధించేలా అందరం ముందుకు పోవాలని సాయి చంద్ పాట రూపంలో మన మధ్యలో ఉన్నాడు... మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడసాయి చంద్ మన మధ్యలో లేకపోయినా పాట రూపంలో ఎప్పటికి సాయి చంద్ మన మధ్యలో ఎప్పుడు ఉన్నాడని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్అన్నారు. కేసులకు భయపడితే తెలంగాణ వచ్చేది కాదన్నారు.

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు..చార్ ధామ్ యాత్ర నిలిపివేత

ఉత్తరాఖండ్:ఉత్తరాఖండ్‌లోఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు( కురుస్తున్నాయి. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యగా ఉత్తరాఖండ్‌లోని చార్ ధామ్ యాత్రను ఒక రోజు వాయిదా వేస్తున్నట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండేతెలిపారు. ఈ ప్రాంతంలో క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల మధ్య వేలాది మంది యాత్రికులు, నివాసితుల ప్రాణాలు, ఆస్తులను కాపాడటానికి ఈ ముందు జాగ్రత్త చర్య తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడే వరకు యాత్రికులు తాము ఉన్న చోటే ఉండాలని, కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రికి ప్రయాణించవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సంబంధిత జిల్లాల పరిపాలనను హై అలర్ట్‌లో ఉంచామని, రెస్క్యూ, రిలీఫ్ బృందాలను యాక్టివేట్ చేశామని పాండే పేర్కొన్నారు.రేపు వాతావరణ పరిస్థితులు మార్గాలను సమీక్షించిన తర్వాత తదుపరి ప్రయాణానికి సంబంధించి నిర్ణయం తీసుకోబడుతుందన్నారు. భక్తులు పరిపాలన జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, వాతావరణం సాధారణమయ్యే వరకు ప్రయాణ ప్రదేశాలకు బయలుదేరవద్దని కోరారు. ఉత్తరకాశి జిల్లాలోని బార్కోట్-యమునోత్రి రహదారిపై సిలై బ్యాండ్ సమీపంలో తీవ్రమైన మేఘావృతం సంభవించిన నేపథ్యంలో ఈ తాత్కాలిక నిలిపివేత జరిగింది. ఆ ప్రాంతంలో ఒక హోటల్ నిర్మాణ స్థలంలో కార్మికులు పనిచేస్తున్నారు. మేఘావృతం కారణంగా సంభవించిన కొండచరియలు విరిగిపడటంతో వారు కొట్టుకుపోయి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. అప్పటి నుండి యమునోత్రి జాతీయ రహదారి సిలై బ్యాండ్ సమీపంలోని పలు చోట్ల పరిస్థితిని నిర్వహించడానికి ఎస్డీఎం బార్కోట్ వద్ద అధికారులను అప్రమత్తం చేశారు.రాష్ట్రంలోని ఇతర చోట్ల, నందప్రయాగ్, భనేరోపాని సమీపంలోని జాతీయ రహదారి శిథిలాల కారణంగా మూసుకుపోయింది. అయితే కేదార్‌నాథ్ యాత్రికులకు ముఖ్యమైన మార్గం అయిన రుద్రప్రయాగ్‌లోని సోన్‌ప్రయాగ్-ముంకటియా రహదారి కొండచరియలు విరిగిపడటం కారణంగా మూసి వేశారు. యాత్రికుల భద్రత దృష్ట్యా సోన్‌ప్రయాగ్, గౌరికుండ్‌లలో యాత్రికుల కదలికను తాత్కాలికంగా నిలిపివేశారు. సియానాచట్టిలో, శిథిలాలు డ్రైనేజీ కాలువలను మూసుకుపోయాయి, యమునా నది ప్రవాహానికి అంతరాయం కలిగిందని, లోతట్టు ప్రాంతాలలోని హోటళ్ళు, నివాసాలకు గణనీయమైన ముప్పును కలిగిస్తున్నాయి.

# భారతదేశం ట్రకోమారహిత దేశంగా ప్రకటించబడింది:

మొదటి పేజీ తరువాయి

నేను సంతోషంగా ఉన్నాను అని అన్నారు. ఇది మన ఆరోగ్య కార్యకర్తల విజయం. 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రేడియో కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ మాట్లాడుతూ... జూన్ 21న దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇది 10 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, 10 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం ఆయన సంప్రదాయం మునుపటి కంటే గొప్పగా మారిందని వెల్లడించారు. ఇది ఎక్కువ మంది ప్రజలు తమ జీవితాల్లో యోగాను కలుపుకుంటున్నారని సూచిస్తుందన్నారు. కైలాస-మానసరోవర్ యాత్ర పునఃప్రారంభం, రాబోయే అమర్‌నాథ్ యాత్రపై ఆయన మాట్లాడారు. చాలా కాలం తర్వాత కైలాస-మానసరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైందని, ఇది భక్తులకు ఒక ముఖ్యమైన క్షణమని వ్యాఖ్యానించారు. జూలై 3 నుండి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుందని, యాత్రికులు మరోసారి ఈ పవిత్ర ప్రయాణాన్ని ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుందన్నారు. ఈ తీర్థ యాత్రలను ప్రారంభించబోయే వారికి నా శుభాకాంక్షలు" అని మోదీ తెలిపారు. గత నెలలో జెనీవాలో జరిగిన 78వ ప్రపంచ ఆరోగ్య సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశానికి ట్రాకోమాను ప్రజారోగ్య సమస్యగా నిర్మూలించిన సర్టిఫికేట్‌ను ప్రదానం చేసిందిగత ఏడాది అక్టోబర్‌లో భారత ప్రభుత్వం ట్రాకోమాను ప్రజారోగ్య సమస్యగా తొలగించిందని ప్రకటించింది. ఆగ్నేయాసియా ప్రాంతంలో ఈ ప్రజారోగ్య ట్రాకోమాను తొలగించడానికి ప్రభుత్వం జాతీయ అంధత్వం, దృష్టి లోపం నియంత్రణ కార్యక్రమం కింద వివిధ చర్యలు తీసుకుంది. 2019 నుండి జాతీయ కార్యక్రమం దేశంలోని అన్ని జిల్లాల నుండి నిర్దిష్ట డబ్ల్యూహెచ్‌ఓ భాగస్వామ్య ఫార్మాట్ ద్వారా కేసు నివేదికలను సేకరించడం ద్వారా ట్రాకోమా కేసుల కోసం నిరంతర నిఘా ఏర్పాటును అభివృద్ధి చేసింది. 2021-24లో దేశంలోని 200 స్థానిక జిల్లాల్లో నేషనల్ ట్రాకోమాటస్ ట్రిచియాసిస్ సర్వే జరిగింది.

# తెదేపా సమావేశానికి 15 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరు.

మొదటి పేజీ తరువాయి

ఉండటంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నియోజకవర్గాల్లో ప్రజలకు దూరంగా ఉండటం సరికాదని సమావేశం ముగింపు సందర్భంగా... గట్టిగా హెచ్చరించారు. ఆహ్వానితుల్లో 56మంది గైర్హాజయ్యారని సీఎం అసహనం వ్యక్తంచేశారు. ఉదయం ఎంత మంది వచ్చారు, సంతకాలు పెట్టి ఎంత మంది వెళ్లిపోయారు, సమావేశం చివరి వరకూ ఎంత మంది ఉన్నారో అందరి లెక్కలు తన వద్ద ఉన్నాయన్నారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. గైర్హాజరుకు కారణాలు అడిగితే కొందరు విదేశీ పర్యటనలు అన్నారు, ఇంకొంతమంది దైవ దర్శనాలు అని సమాధానం ఇచ్చారని నేతల గైర్హాజరుపై చంద్రబాబు చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకంటే ఇతరత్రా ఎక్కువయ్యాయా అని నిలదీశారు. దేవాలయ సందర్శనలు మరో రోజు పెట్టుకోవచ్చు కదా అని అభిప్రాయపడ్డారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక ఫారిన్‌లోనే ఉండటం మంచిదని హితవు పలికారు. తానా, ఆటాలకు టిక్కెట్లు బుక్ చేసుకున్న వారి జాబితా కూడా తన వద్ద ఉందని నేతలతో సీఎం అన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశం సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగింది.

## బీఆర్ఎస్ పోయింది.. కానీ అవినీతి పోలేదు

మొదటి పేజీ తరువాయి

లొంగిపోయారని, జనజీవ స్రవంతిలోకి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. గత పదేళ్లలో బీజేపీ సర్కార్ అవినీతికి పాల్పడిందా లేదా..? అని ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని, తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది.. కానీ అవినీతి పోలేదన్నారు. తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ రూపంలో అవినీతి కొనసాగుతోందని కేంద్ర మంత్రి అమిత్ షా వ్యంగ్యంగా మాట్లాడారు.

మొదటి పేజీ తరువాయి

ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. సహాయ చర్యలను వేగవంతం చేయాలని, ఈ విషయంలో సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ విషాదం ఒక తీవ్రమైన హెచ్చరిక %-% ఇంత పెద్ద కార్యక్రమాలకు, భద్రతా ఏర్పాట్లు, జనసమూహ నిర్వహణ సన్నాహాలను తీవ్రంగా పరిగణించి పూర్తిగా సమీక్షించాలి. ప్రజల ప్రాణాలను రక్షించడం చాలా ముఖ్యమైనది , ఈ బాధ్యతలో ఎటువంటి లోపాలు ఆమోదయోగ్యం కాదు." అని రాహుల్ గాంధీ తన ట్వీట్ లో రాసుకొచ్చారుపూరీ జగన్నాథ రథయాత్ర ప్రారంభం కాగా.. ఆదివారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. 60 మంది వరకు భక్తులకు గాయాలు అయ్యాయి.

## విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున విశాఖ సూపర్-ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీని అడ్డుకునేందుకు రైల్వే పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. పిడుగురాళ్ల మండలం తుమ్మలచెర్వు సమీపంలో తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. భువనేశ్వర్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న రైలులోని అనేక కోచ్‌లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని దొంగల ముఠా దారి దోపిడికి ప్రయత్నించింది.రైలులో ఉన్న ప్రభుత్వ రైల్వే పోలీసులు అప్రమత్తమై దొంగలను పట్టుకోవడానికి యత్నించడంతో దొంగలు పోలీసు సిబ్బందిపై రాళ్లతో దాడి చేశారు. దీంతో పోలీసులు కనీసం 10 రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపడంతో దొంగలు రైలు నుంచి దూకి తప్పించుకున్నారు. దొంగలను పట్టుకునేందుకు ప్రభుత్వ రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, జిల్లా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్1 కోచ్‌లోని ఇద్దరు దొంగలు రైలును ఆపడానికి గొలుసు లాగడం గమనించిన జీఆర్పీ సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పట్టాల దగ్గర వేచి ఉన్న ముఠాలోని ఇతర సభ్యులు రాళ్లు రువ్వడంతో పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని అధికారులు స్పష్టం చేశారు.రైల్వే పోలీసులు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ప్రయాణికులు ఉపశమనం వ్యక్తం చేశారు. దీనివల్ల పెద్ద దోపిడీ తప్పిందని, దాదాపు ఏడుగురు దొంగలు ప్రయాణికులను దోచుకోవడానికి ప్రయత్నించారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో రైలు దోపిడీలకు పాల్పడే ముఠాలలో వీరు భాగమని భావిస్తున్నారు. బీహార్, మహారాష్ట్రకు చెందిన ముఠాలు ఈ ప్రాంతంలో చురుగ్గా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వారం వ్యవధిలో ఇది మూడవ రైలు దోపిడీ అని, వరుస దొంగతనాలు ఈ ప్రాంతంలో ప్రయాణీకుల భద్రతపై ఆందోళనలను పెంచుతున్నాయన్నారు. రెండు రోజుల క్రితం, పిడుగురాళ్ల సమీపంలో రెండు రోజుల క్రితం విశాఖ-చర్లపల్లి స్పెషల్ రైలులోని ఎస్4 బోగీలో దొంగలు గొలుసును లాగి ప్రయాణికులను దోచుకోవడానికి ప్రయత్నించారు. రైల్వే పోలీసులు హెచ్చరిక కాల్పులు జరపడంతో దొంగలు తప్పించుకున్నారు.జూన్ 26న సాయుధ ముఠా ఒకటి రైల్వే సిగ్నల్ వ్యవస్థను తారుమారు చేసి చామరాజ్‌నగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను ఆపి, రెండు బోగీలని ప్రయాణికులను దోచుకుంది. చిత్తూరు జిల్లాలోని సిద్దంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఈ దోపిడీ జరిగిందన్నారు. మార్గం క్లియర్ అయినప్పటికీ, సిగ్నల్ సిద్దంపల్లి స్టేషన్ నుండి 350 మీటర్ల ముందు ఆగినట్లు సూచించింది. దొంగలు వైర్లను కట్ చేసి, రెడ్ సిగ్నల్ ప్రదర్శించడానికి వ్యవస్థను తారుమారు చేశారని రైల్వే అధికారుల దర్యాప్తులో తేలింది. ఆ ముఠా ఎస్-7, ఎస్-10 స్లీపర్ కోచ్‌ల వద్దకు చేరుకుంది. ఆభరణాలు ధరించిన మహిళా ప్రయాణీకులను గుర్తించడానికి ఫ్లాష్ లైట్లను ఉపయోగించి, ఒకరిపై ఒకరు ఎక్కి కిటికీలకు చేరుకుని నిద్రిస్తున్న మహిళల నుండి బంగారు గొలుసులను లాక్కున్నారు. దొంగిలించబడిన ఆభరణాల బరువు దాదాపు 65 గ్రాములు.

## నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..? -

-హైదరాబాద్: భారీ వర్షపాతం కారణంగా ప్రయివేట్ పాఠశాలలో చిక్కుకున్న సుమారు 162మంది విద్యార్థులను పోలీసులు రక్షించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జార్ఖండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. శనివారం భారీవర్షం కారణంగా లవ్‌కుష్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నీట మునిగింది. 162 మంది విద్యార్థులు పాఠశాలలో చిక్కుకుపోయారని, వారంతా రాత్రంతా భవనంలోనే ఉండిపోయారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భవనం పైకప్పుపైకి చేరి సహాయం కోసం అర్థించారు. ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తుల సహాయంతో విద్యార్థులను ఒక్కొక్కరిగా రక్షించామని పోలీస్ సూపరింటెండెంట్ (గ్రామీణ) రిషభగార్గ్ తెలిపారు. విద్యార్థులను వారి ప్రాంతాలకు తరలించడంకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. తదుపరి నోటీసు వచ్చే వరకు పాఠశాల మూసివేయనున్నామని అన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణం...!!

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నుండే మొదలు

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక - తెలుగుదేశం పార్టీకి తిరుగుబాటుకు సంధి కాలం





తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణ దశలో ఉంది. ప్రజల్లో మళ్లీ నమ్మకం కలిగించాల్సిన అవసరం ఆ పార్టీ ముందు ఉంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో జరిగే ఉపఎన్నిక, పార్టీకి సరికొత్త శక్తిని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజల్లో ప్రదర్శించే కీలకమైన అవకాశంగా నిలుస్తుంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మెండుగా ఉన్నారని ఇప్పటికి చేక్కు చెదరలేదని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఇక్కడ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే ఎన్నికలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలుగుదేశం పార్టీకి ఒక పునాది లాంటి దాని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితం అయింది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతం, అభివృద్ధికి బాటలు వేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. జూబ్లీహిల్స్ - తెలుగుదేశం పార్టీకి గల ప్రాధాన్యతజూబ్లీహిల్స్ ప్రాంతం రాజకీయంగా, సామాజికంగా, మతపరంగా చాలా విభిన్నత కలిగిన నియోజకవర్గంతెలుగుదేశం పార్టీకి ఇక్కడ పాతకాలం నుండి ఓటు బ్యాంక్ ఉందిఈ నియోజకవర్గంలో పార్టీకి సరైన నాయకత్వం లభిస్తే, విజయం సాధించడం కష్టమైన పని కాదు. జీవిజి నాయుడు - ప్రజల్లో నేరుగా సంబంధాలు కలిగిన నేతజి వి జి నాయుడు పార్టీకి అత్యంత అనుభవజ్ఞుడు, 33 సంవత్సరాల రాజకీయ జీవితం ఆయనకు ఉందిబీసీ నేత, కాపు సామాజిక వర్గానికి చెందినవారుపూర్వంలో బీజేపీ (17 సంవత్సరాలు), ఎంఐఎం (7 సంవత్సరాలు)లో కీలక పాత్రలు పోషించగా, గత 9 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారుప్రజా స్థాయిలో అన్ని వర్గాల్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అన్ని మతాలకు చెందిన వారితో అత్యంత బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు తెలంగాణలో రాజకీయ సమీకరణలు - తెలుగుదేశానికి అనుకూలంఈ నియోజకవర్గంలో మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్నాయి బీజేపీ అభ్యర్థి వస్తే, మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ లేదా టిఆర్ఎస్ వైపు వెళతాయి. కాంగ్రెస్ ఇప్పటికే అధికారంలో ఉంది కనుక ప్రభుత్వ శక్తి ఉపయోగించే అవకాశముంది కానీ తెలుగుదేశం అభ్యర్థిగా జి వి జి నాయుడు ని బరిలోకి దింపితే, అన్ని వర్గాల మద్దతుతో విజయం సాధించడం ఖాయం. చంద్రబాబు కి విజ్ఞప్తిమీరు ఎన్నో దశల్లో తెలుగుదేశం పార్టీని నడిపించి, అఖండ భారత్‌లో గుర్తింపు తెచ్చారుఈ దశలో తెలంగాణలో పునఃప్రారంభానికి, పార్టీకి ప్రజల్లో కొత్త ఊపునివ్వడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత అనువైన వేదిక. జి వి జి నాయుడు ని అభ్యర్థిగా ప్రకటించి, పార్టీకి ఒక బలమైన సందేశాన్ని ప్రజలకు ఇవ్వగలుగుతారుఇది తెలంగాణలో తెలుగుదేశం పునరాగమనానికి తొలి అడుగు అవుతుం

# మహా న్యూస్ మీడియా పైన దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ వాళ్ళ నీచమైన చర్యని తీవ్రంగా ఖండిస్తున్నాను

**- బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్**



జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి 30 జూన్

బీఆర్ఎస్ వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అహంకారం చూపించారో అధికారం కోల్పోయాక కూడా అలాంటి అహంకారమే చూపిస్తున్నారు అని జ్యోతి పండాల్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఫోన్ టాపింగ్ కి పాల్పడి దాని గురించి మాట్లాడుతున్న మీడియా వాళ్ల పైన దౌర్జన్యం చేయడాన్ని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత రాజ్యాంగ లో ఆర్టికల్ 19 (1)(%ఖ%) ప్రకారం మీడియా వాళ్లకి స్వేచ్ఛని కలిగించడం జరిగింది, అలాంటిది భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడానికి బీఆర్ఎస్ వాళ్ళకి ఎలాంటి అక్కు లేదని జ్యోతి పండాల్ అన్నారు. అలాగే భారత రాజ్యాంగ లో ఆర్టికల్ 21 ప్రకారము భారతదేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడికి వ్యక్తిగత ప్రైవసీని కలిపిస్తుంది అలాంటి వ్యక్తిగత ప్రైవసీని ఉల్లంఘించి భార్యాభర్తల మధ్య జరిగిన సంభాషణలను, రాజకీయ నాయకుల సంభాషణలను, హీరోయిన్ల సంభాషణలను ఇలా దొంగ చాటున వినడము భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇటు రాజకీయ నాయకులను అటు సినిమా ఇండస్ట్రీ వాళ్ళని, హీరోయిన్లని, యాంకర్స్ లని ఇలా ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టి దొరల అహంకారాన్ని చూపించారు. ఇప్పుడు దాని గురించి మాట్లాడుతున్న మీడియా వాళ్లపైన దౌర్జన్యానికి పాల్పడడం చాలా నీచమైన హేయమైన చర్యగా భావిస్తున్నాను అని జ్యోతి పండాల్ మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ వాళ్లు వాళ్ల అహంకార ధోరణిని మానుకొని ప్రజల మంచి కోసం ప్రతిపక్షంలో ఉండి అధికారంలో ఉన్న నాయకులను ప్రశ్నించే విధంగా ఉండాలి కానీ. ఇలా నీచమైన పనులకు పాల్పడి తమ పార్టీ యొక్క పరువును తీసుకునే విధంగా ఉండకూడదు అని జ్యోతి పండాల్ అన్నారు.


### మెదక్ ఎంపి రఘునందన్ రావు ను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు తెలుగు వెలుగు ప్రతినిది

ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

### రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగాకలిసిన వెంకటేశ్వర్లు...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శనివారం నాడు మంత్రి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై ప్రస్తావించగా మంత్రి సానుకూలంగా స్పందించారని వెంకటేశ్వర్లు తెలిపారు.

## తులసి మాయ ఈరోజు అనారోగ్యంతో కన్ను మూయడం

తెలుగు వెలుగు ప్రతినిధి

బొల్లారం మున్సిపాలిటీ లో లక్ష్మీ నగర్ కాలనీలో జీవిస్తున్న తులసి మాయ వయసు 65 సంవత్సరాలు నేపాల్ నుంచి పొట్ట గడుపు కోసం పిల్లలతో వచ్చి 30 సంవత్సరాలుగా బొల్లారంలో జీవిస్తున్న తులసి మాయ ఈరోజు అనారోగ్యంతో కన్ను మూయడం జరిగింది. ప్రతి రోజూ డ్యూటీకి వెళ్తే గాని పొట్ట గడవని పరిస్థితి వాళ్ళది. కాలనీవాసులు బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దగ్గరికి వెళ్లి ఒక పేద కుటుంబంలో వ్యక్తి చనిపోయారు సార్ మీ వంతుగా ఏమన్నా సాయం చేయమని కోరడంతో ఆనంద్ కృష్ణారెడ్డి కాలనీ కి వెళ్లి మృత దేహాన్ని చూసి ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. కాలనీవాసులు అడగంగానే సాయం చేసి ఆదుకున్నందుకు మీ మేలు ఎప్పుడూ మర్చిపోలేము అని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





## సొంత నిధులతో సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణం

తెలుగు వెలుగు ప్రతినిది

ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు తన సొంత నిధులతో పూర్తి చేయించిన నేపథ్యంలో ఈ రోజు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ముఖద్వారాన్ని ప్రారంభించి, కాలనీ వాసుల అభినందనలు అందుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, నా వంతు కృషి చేయడం నా బాధ్యత. ఈ ముఖద్వారం మీ అందరికీ ఉపయోగకరంగా, కాలనీకి శోభను తెచ్చేలా ఉండాలి. అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీతో ఉంటాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





### ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొక్కరి జీవితంలో వెలుగులు నింపాలి...


### టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ ఈ ఏ యూత్ వింగ్ యువ ధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ బుధపూర్ణిమ, క్లోవ్ డెంటల్ హాస్పిటల్, యువాన్ హెల్త్ లాబ్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆపద సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, ఏపీ ప్రసన్న, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, యువ ధ్వని కన్వీనర్ పవన్ తివారి, కో కన్వీనర్ శ్రీమతి యామిని కాళీమాత, సమన్వయకర్త శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎం ఎస్ ఎన్ మూర్తి, లక్ష్మి మోహన్, రాఘవ, శ్రీధర్ వట్టికోట, శశి పీసపాటి, పవన్, ఫణికుమార్, చందు కాళీమాత, శశి హరి, పవన్, జేస్వంత్, వరుణ్, బాలసుబ్రమణ్యం, తదితలులు పాల్గొన్నా

### గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కి పి జనార్దన్ రెడ్డి పేరు పెట్టడం హర్షనీయం... బండి రమేష్



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ అవుటర్ ఈ రింగ్ రోడ్ కి పి జె ఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజె ఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం పోరాటాల ద్వారానే సాధ్యం

సంగారెడ్డిజిల్లా జూన్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి


ప్రజా సమస్యల పరిష్కారం పోరాటాల ద్వారానే సాధ్యంసమాజంలో దోపిడీ అణచివేత పోవాలంటే ఎర్రజెండా రావాలివిద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఊగిసలాడుతుం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య సంగారెడ్డిలో మూడవ రోజు కొనసాగిన శిక్షణ తరగతులసమాజంలో దోపిడీ అణచివేత పోవాలన్నా సమ సమాజం రావాలన్నా అది కేవలం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సంగారెడ్డిలో మూడవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారుసోషలిస్టు దేశాలలో మార్క్సిజం ఆధారంగా ఆకలి, దారిద్రం, దోపిడీ, అణిచివేత లేకుండా వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగాలలో మిగతా దేశాల కన్నా సోషలిస్టు దేశాలలో మంచి పరిపాలన అందుతుందన్నారు. మహిళల హక్కులు పూర్తిగా రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్పొరేట్లకు, యాజమాన్య వర్గాలకు వత్తాసు పలికే విధంగా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారురాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఊగిసలాడుతుందన్నారు. హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా పేదల భూములు బలవంతంగా గుంజు కుంటున్నారని విమర్శించారు. ప్రజలందరూ వాస్తవాలను గ్రహించి భవిష్యత్తులో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తది తరులు పాల్గొన్నా రు సమాజంలో దోపిడీ అణచివేత పోవాలంటే ఎర్రజెండా రావా విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఊగిసలాడుతుంది సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ సంగారెడ్డిలో మూడవ రోజు కొనసాగిన శిక్షణ తరగతులుసమాజంలో దోపిడీ అణచివేత పోవాలన్నా సమ సమాజం రావాలన్నా అది కేవలం మార్క్సిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సంగారెడ్డిలో మూడవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారుసోషలిస్టు దేశాలలో మార్క్సిజం ఆధారంగా ఆకలి, దారిద్రం, దోపిడీ, అణిచివేత లేకుండా వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగాలలో మిగతా దేశాల కన్నా సోషలిస్టు దేశాలలో మంచి పరిపాలన అందుతుందన్నారు. మహిళల హక్కులు పూర్తిగా రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కులాల పేరిట, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్పొరేట్లకు, యాజమాన్య వర్గాలకు వత్తాసు పలికే విధంగా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారరాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఊగిసలాడుతుందన్నారు. హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా పేదల భూములు బలవంతంగా గుంజు కుంటున్నారని విమర్శించారు. ప్రజలందరూ వాస్తవాలను గ్రహించి భవిష్యత్తులో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు తది తరులు పాల్గొన్నా

## ఘనంగా కేపీహెచ్బీ కాలనీ కైదలాపూర్) రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవం...

### ప్రత్యేక పూజలు చేసిన టీపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్( కైతలాపూర్ )వద్ద వేంచేసియున్న రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం ఆదివారం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఇక్కడే వేంచేసియున్న పెద్దమ్మ తల్లి బోనాలు సైతం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ను సన్మానించిన పాస్టర్లు...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

బాలనగర్ డివిజన్లోని అంబికా కాలనీలో ఉన్న చర్చిలో పాస్టర్ పౌల్, సంఘ సభ్యులు నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు గా నియమితులైన సందర్భంగా కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దైవ గీతాలు ఆలాపన చేశారు. బండి రమేష్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ప్రజల అందరి ఆశీస్సులు పొందాలని సంఘం నిర్వాహకులు ఆకాంక్షించారు.

### జె.జె.జావీద్ మాతృమూర్తి మరణం విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా??ఎ. చంద్రశేఖర్



జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి

జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ కాలనీలోని కాంగ్రెస్ నాయకులు జె.జె.జావీద్ ,నివాసంలో వారి తల్లి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాక్సూద్, అహ్మద్ , పట్టణ అధ్యక్షుడు కండేం.నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్షద్ అలీ కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు ఖాజా , మొయిజ్ , మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..

### 1978.79 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

సదాశివపేట జూన్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి

స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ సదాశివపేట పట్టణంలో1978.79 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంజి బ్యాంక్ ఎట్ హాల్ లో విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని గోనె శంకర్. బుచ్చప్ప. రవి. గడిల సురేష్.ల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు ప్రభాకర్ బోడగామ శ్రీశైలం సార్ లను ఆహ్వానించి జ్యోతి ప్రజల కార్యక్రమం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ 46 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడున్నా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్గనైజర్లు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పిలవగానే వచ్చిన స్నేహితులకు వారి సతీమణులకు ఆత్మీయ సమ్మేళన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుల్జారాం సింగ్. విష్ణువర్ధన్ రెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి. రమణ. రమేష్. వెంకటేశ్వర్లు. రాహుల్. దేవదాస్. పెంటయ్య. టి చంద్రశేఖర్. చంద్రసేనుడు. బిట్ల రాజు. మల్లన్న. హరి శంకర్ గౌడ్. తదితర మిత్ర బృందం




## జిల్లా సహకార శాఖ ఎన్నికలు - నూతన నాయకత్వం ఏకగ్రీవం

**జిల్లా సహకార శాఖ ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి నిర్మల రాజకుమారి , కార్యదర్శిగా శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు**

సంగారెడ్డి జిల్లా జూన్ 29 తెలుగు వెలుగు ప్రతినిధి

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి టి.జె.జె.ఎ.సి చైర్మన్ జావీద్ అలీ , రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు నూతన నాయకత్వాన్ని అభినందించి, తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారుజావీద్ అలీ ఈ సందర్భంగా మాట్లాడారు. “సహకార వ్యవస్థ దేశ ఆర్థిక నిర్మాణానికి మూలస్తంభంలా పనిచేస్తోంది. గ్రామీణ అభివృద్ధిలో దీనిది కీలక పాత్ర. సభ్యుల హక్కులను కాపాడుతూ, పారదర్శకతతో ముందుకు సాగాలి. సంఘం సభ్యుల భాగస్వామ్యం ఉంటేనే అసలైన అభివృద్ధి సాధ్యం అవుతుంది” అని ఆయన వివరించారు. ఆయన మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ఉద్యోగుల, సభ్యుల అభ్యున్నతికే కృషి చేస్తానని, సంఘాన్ని నూతన దిశగా నడిపించే బాధ్యత నూతన నాయకులపై ఉందని గుర్తు చేశారురాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, “నూతన నాయకత్వం బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తే, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం మంచి సంకేతం. ఇది సంఘం ఐక్యతను చాటుతుంది” అని పేర్కొన్నారు.నూతన అధ్యక్షురాలు నిర్మల రాజకుమారి మాట్లాడుతూ, “ఈ బాధ్యత నాకు అప్పగించిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే విధంగా పని చేస్తాను. సంఘ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం” అని తెలిపారుకార్యదర్శిగా ఎన్నికైన శ్రీధర్ మాట్లాడుతూ, “సభ్యుల శ్రేయస్సు కోసం పూర్తి సమర్పణతో పనిచేస్తాను. ఏకగ్రీవంగా గెలుపొందిన ఈ అవకాశాన్ని సేవా పథంగా మార్చుకుంటాను” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం మొత్తానికి కసిని శ్రీకాంత్ గారు ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడం %ు% జరిగింది. సంఘ సభ్యులుగా శివలింగ ప్రసాద్, పుష్పలత జయలలిత ఎం నిర్మల నరసింహారెడ్డి విజయ్ అరుణ్ కుమార్ టి నిర్మల బి స్వప్న లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో టీఎన్జీఎస్ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ హాష్మి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ్ రెడ్డి సహకార శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు

## శంకర్పల్లి మున్సిపల్ లో నూతనంగా వేదిక కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

తెలుగు వెలుగు

శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రం ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన వేదిక కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన స్థానిక “శాసనసభ్యులు కాలే యాదయ్య”ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వేదిక కన్వెన్షన్ హాల్ ఉపయోగపడేటట్టు ఉండాలని ఆల్ యజమానికి సూచించారు






కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కా శెట్టి మోహన్‌శాత ప్రవీణ్ కుమార్ గోపాల్ రెడ్డి రాఘవేందర్ డైరెక్టర్ రాజశేఖంర్రఘునందన్ రెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏ ఐ బి ఎస్ ఎస్ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



తెలుగు వెలుగు ప్రతినిధి,( ఏర్గట్ల మండల ం): ఎయిర్ గట్ల మండలం నిజామాబాద్ జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కేతావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో జిల్లా పట్టణం నిజామాబాద్ బోర్గం పీ గ్రామంలోని కమ్మకాపు ఫంక్షన్ హల్ లో ఆదివారం నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు అమర్ సింగ్ తిలవత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు చంద్రు నాయక్ ఎన్నికలను పర్యవేక్షణ చేసినట్లు వారు తెలిపారు. కాగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులు మూడ్ బాబు రామ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కొర్ర గంగాధర్ నాయక్, కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్, చందర్ నాయక్, కేతావత్ ప్రకాష్ నాయక్, మూడ్ తారాచంద్, మాలవత్ రాములు నాయక్, జిల్లా కార్యదర్శిలు మూడ్ దయానంద్ నాయక్, బాదావత్ బలరాం నాయక్, జరుపల భీమ్లా నాయక్, జాదవ్ గణేష్ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి బానోత్ జీవన్, మాలవత్ రమేష్ నాయక్, ధరం సోద్ మోహన్ నాయక్, ఏర్గట్ల మండల అధ్యక్షుడు భూక్య అంజి నాయక్, కారోబార్ మాలవత్ భీమా నాయక్, కమ్మర్పల్లి మండల అధ్యక్షుడు మాలవత్ ప్రకాష్ నాయక్, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు జిల్లాలోని తండాల నాయక్, కార్బరిలు, పెద్ద మనుషులు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అడ్వైజర్ సంగు నాయక్, మాజీ జెడ్పీటిసి శర్మ నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుకారం ముని నాయక్, నాయక్ లక్ష్మణ్, శేఖర్ లచ్చిరాం, సోషల్ మీడియా ఇంచార్జ్ కేతావత్ సురేష్ నాయక్,తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.జాతీయ మాజీ అధ్యక్షుడు అమర్సింగ్ నూతన కార్యవర్గ కమిటి సభ్యులకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.

# మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

## రాష్ట్ర మాజీ గ్రంథాలయ చైర్మన్ పాండురంగారెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

నిజాలను నిర్భయంగా తెలియపరిచే పత్రికలు చాటలపై దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ కాపాటి పాండురంగారెడ్డి విమర్శించారు ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారతిగా పత్రికలు పనిచేస్తాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డిప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులు సమర్ధనీయం కాదని, ప్రతిపక్షాలు హుందాతనాన్ని ప్రదర్శించాలి గాని వీధి రౌడీ ల్లాగా ప్రవర్తించడం సమంజసం కాదని న్యూస్ ప్రధాన కార్యాలయం పై ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి, ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చి అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని అప్పులు తీర్చుకుంటూ, తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి సరైన రీతిలో నడిపించడానికి నాన యాతన పడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్థూ, హైదరాబాద్ మహా నగరానికి పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే, గత ప్రభుత్వం చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే చేసిన తప్పులను కప్పిపుచ్చాలనే ధోరణితో, మీడియాలో వస్తున్న కథనాలు ప్రసారాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కథనాలు ప్రసారాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రజాస్వామ్య విధానానికి విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించి వీధి రౌడీల్లాగా మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి ఒక భయానక వాతావరణాన్ని సృష్టించడం అంత మంచిది కాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన వారందరిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టాలని, చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి దొంగదారులు వెతుక్కోవడం ప్రజలందరూ గమనిస్తున్నారని, పోలీసు యంత్రాంగం ఇప్పటికైనా నేరస్తులను పట్టుకుని శిక్షించాల్సిందేనని, ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారికి కఠినమైన శిక్షలు పడే విధంగా అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.. ధన్యవాదములతో..తమ విశ్వసనీయకప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



# డీ జే ఎఫ్ యూనియన్ వేములవాడ నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ: వేములవాడ లోని మున్నూరు కాపు సత్రంలో డి జె ఎఫ్ యూనియన్ వేములవాడ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యవర్గంలో అధ్యక్షులు కొప్పుల బుచ్చి రాములు, ఉపాధ్యక్షులు సంటి నవీన్, కంటే మల్లయ్య, గౌరవ సలహాదారునిగా వెలిచాల మల్లేశం, ఎర్రం నరసయ్య, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వేదూరి నర్సయ్య, కోశాధికారి వరి లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా వేదూరి సంజీవ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా చేకూర్తి నవీన్, కార్యవర్గ సభ్యులు కూస రవి, కోసం రాజు, చేర్ల బాలు, లింగంపల్లి సత్యం, చింతపంటి శ్రీనివాస్, అంగూరి సుధాకర్, వరెడ్డి నరేందర్ రెడ్డి, తడక కృష్ణ హరి, కుమ్మరి రమేష్, చిలుక బాబు, సుధా మల్ల రత్నం, చిలక దాసు, బొప్పరాజు, బండి చంద్రమౌళి లను ఎన్నుకోవడం జరిగింది జర్నలిస్టుల ఐక్యత కోసం, జర్నలిస్టుల హక్కుల కోసం జర్నలిస్టు సంక్షేమానికి డి జె ఎఫ్ పనిచేస్తుందని డి జె ఎఫ్ అధ్యక్షులు కొప్పులబుచ్చి రాములు తెలియజేశారు



# "రావు" ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే "సత్తి"



తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

పెదపూడి మండలం రాజుపాలెం కు చెందిన నాగమళ్ళ వీరభద్రరావు (రావు) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం కమిటీ లో నూతనంగా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సత్కరించారు.ఆదివారం నియోజకవర్గ కేంద్రం అనపర్తి వైసిపి కార్యాలయంలో రావుకి మాజీ ఎమ్మెల్యే సత్తి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సెక్రటరీ అద్దంకి ముక్తేశ్వరరావు, పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు కేతా శ్రీనివాస్, అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి,ద్వారంపూడి వెంకటరెడ్డి, కరెడ్ల వెంకన్న బాబు, మండ రాజారెడ్డి, విజయ్ రెడ్డి, కర్రి శ్రీ వెంకటరెడ్డి,సర్పంచ్ కొటికలపూడి చినబాబు, కోసూరి వాసు,తాతారెడ్డి, వీర్రెడ్డి,రాయుడు రాఘవ, సర్పంచులు కొనకర వాసు, సుందరంపల్లి వీరభద్రం, డోకు బుర్ర కృష్ణ, కొటికలపూడి చినబాబు, కోసూరి సూరిబాబు, అశోక్, ఇమ్మంది దుర్గాప్రసాద్, దేవా, సుధాకర్ రెడ్డి, కట్టా రమణ,నల్లా సూరిబాబు గంగుమల్ల సుబ్రహ్మణ్యం, కొటికలపూడి శ్రీను, రాజుపాలెం గ్రామ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ,నగదు అందజేసిన ఎమ్మెల్యే

తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన అనపర్తి ఎలివెన్ జుట్టు క్రీడాకారులకు విన్నర్ ట్రోఫీ,రూ.50 వేలు నగదు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. ఆదివారం రన్నర్ గా నిలిచిన యర్రం పాలెం జట్టుకు రన్నర్ ట్రోఫీ, రూ.25 వేలు నగదు ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, మల్లిడి ఆదినారాయణ రెడ్డి, మల్లిడి కృష్ణారెడ్డి, సత్తి దేవదాన రెడ్డి,కర్రి శ్రీ కాంత్ రెడ్డి, మామిడిశెట్టి శ్రీను,మేడపాటి సత్యన్నారాయణ రెడ్డి (అన్నవరం),వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.





## హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదిలైంది.

ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి.

భూభారతిలో మార్పులు తేవాలి.

ఎల్ ఆర్ ఎస్ నిబంధనలను సవరించాలి.

రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతోనే రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదేలయ్యింది. అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శని వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన కార్యాలయం నుండి విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతిలో కూడా స్వల్ప మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు కేసులో ఉన్న భూముల విషయంలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కోర్టు పరిధిలో ఉన్న వివాదాల భూములకు పాస్ పుస్తకాలు జారీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులకు ఇబ్బందులు తప్పవని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచి నాలా కన్వర్షన్ మీద ఎకరంలోపు భూములకు రిజిస్ట్రేషన్లు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ%శీ% తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని,రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయని వాపోయారు. ఎఫ్ టి ఎల్ పరిధిని 200 మీటర్లు కాకుండా కేవలం 30 మీటర్ల వరకే తగ్గించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు మీసేవ ద్వారా ఇండ్ల ఫ్లాట్లకు 10000 రూపాయలు కట్టించుకున్న ప్రభుత్వం ఇంతవరకు దాని రెగ్యులరైజేషన్ అమలు చేయలేదు అన్నారు. దాన్ని పెండింగ్ లేకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 142 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొన్ని మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయని లేనిచోట ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి రిజిస్ట్రేషన్ కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు సిబ్బందిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు

- కేంద్రమంత్రి శ్రీ అమిత్ షా గారి చేతుల మీదుగా నిజామాబాద్ లో పసుపు

## బోర్డు కార్యాలయం ప్రారంభం

- హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు
- పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల



– ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల నిజామాబాద్ లో కేంద్రమంత్రి శ్రీ అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, నేడు దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు మరియు నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం

# ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాలయంపై ఏసీబీ నజర్

## రూ.లక్షల్లో పై అధికారుల రోజువారీ ఆదాయం?




తుర్కయంజాల్, జూన్ 29: ఇబ్రహీంపట్నం ప్రాంతీయ రవాణా కార్యాలయంపై ఏసీబీ అధికారులు నజర్ పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఏ కార్యాల యాలపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేస్తుంది. దీంతో ఆర్టీఏ కార్యాలయాల్లో అలజడి రేగుతోంది. రాజధాని నగరానికి ఆనుకొని ఈ ఆర్టీఏ ఆఫీసు ఉండటంతో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, పాత వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ల జారీ, తదితర కార్యకలాపాలతో నిత్యం మన్నెగూడ కార్యాలయం రద్దీగా ఉంటుందివినియోగదారుల అవసరాలకు మించి ఇక్కడ దళారుల దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా నిత్యం సాగుతుంది. ఆర్టీఏ కార్యాలయంలో ఏ ఫైల్ ముందుకు జరగాలన్నా దళారులే మధ్యవర్తులుగా వ్యవహారం సాగిస్తారని ఆరోపణలు న్నాయి. దీంతో ఏసీబీ అధికారులు మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాల యంపై ఫోకస్ పెట్టినట్లు వినికిడి. ఈ క్రమం లో అధికారులు భయం గుప్పిట్లో, ఎంతో జాగూరుకతతో పనుల్లో నిమగ్నమవుతున్నారుగతంలో ఎప్పుడూ లేని విధంగా ఆఫీసులోకి ఏజెంట్లను రానీయకుండా జాగ్ర త్తలు తీసుకుంటున్నారు. కాగా, కొందరు ఏజెంట్లు తమను ఎవరూ ఏమీ చేయలేరన్నట్లుగా ఆర్టీఏ ఆఫీసు ప్రాంగణంలోనే వినియోగదారులతో బేరసారాలకు దిగిన వ్యవహారం బయటపడింది. ఇదేంటని ప్రశ్నించేలోపే గోడదూకి పారిపోయిన ఘట న మూడు రోజుల క్రితం వెలుగుచూసింది. మరోవైపు ఇబ్రహీంపట్నం నలువైపులా రోడ్లపై ఆర్టీఏ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఓవర్ లోడ్, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకున్నారు'ప్రతి పనికి చేతులు తడపాల్సిందేమన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాలయంలో ఏ పని కావాలన్నా డబ్బు లు చెల్లించాల్సిందేనన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఏజెంట్ల ద్వారా కాకుండా నేరుగా వెళ్తే పనులు అయ్యే పరిస్థితి ఉండ దు. రోజుల తరబడి ఆఫీస్ చుట్టూ చక్కర్లు కొట్టాల్సిందే. దీంతో ఏజెంట్లు డిమాండ్ చేసినట్లుగా వాహనదారులు తప్పక ఇవ్వాల్సిన పరిస్థితిని తీసుకొచ్చేవారుఆర్టీఏ ఆఫీసులో కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అధికారులంతా ఆమ్యామ్యాలకు అలవాటు పడిపడి, ఏజెంట్ల సాయంతో ఫైలుకు ఇంత అంటూ జేబులో వేసుకునేవారన్న ఆరోపణలున్నాయి. వినియోగ దారుల జేబుకు చిల్లుపెట్టడమే ధ్యేయమంటూ ఆఫీసర్లు వ్యవహరించడం, వాహ నదారుల వద్ద ఏజెంట్లు ఇష్టానుసారంగా వసూలు చేయడం పరిపాటిగా మారిపోయింది.వసూళ్లకు కోడ్ భాష'ఆర్టీఏ ఆఫీసులో తమ ముందుకు వచ్చిన ఫైల్ ఏదనేది అధికారులకు అక్కర్లేదు. ఆ దరఖాస్తు పేపర్ వెనుకాల ఉన్న కోడ్ (సంఖ్య) వారికి ముఖ్యం. దరఖాస్తుపై కోడ్ ఉంటే ఏజెంట్ ద్వారా వచ్చిందనేది స్పష్టం. ఒకవేళ ఆ ఫైల్ పై కోడ్ లేదంటే అది పక్కకు వెళ్లాల్సిందే. ఎందుకంటే ఆ ఫైల్ కి పైకం రాదు కాబట్టి. ఇక అధికారులంతా కోడ్ భాషలోనే మాట్లాడుకుంటారు. కోడ్ సంఖ్యను బట్టి సదరు ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుం దివాళ్ల భాషలో సరైన కోడ్ అయితే పని చకచకా జరిగిపోతుంది. లేదంటే ఎన్ని రోజు లు తిరిగినా ఫైలు జరగదు, ఫలితం ఉండదు. ఎవ్వరు చెప్పినా పని పూర్తి కాదు. అక్కడ ఆగిపోతుంది. దీంతో అధికారుల ఆదాయం మూడు పువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లుతోందని చెబుతున్నారు. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించారు. అన్ని పత్రాలతో నేరుగా కార్యాలయానికి వెళ్లి పనిచేసు కుందామనుకున్న వ్యక్తులకు ఇక్కడ చుక్కలు కన్పించడం ఖాయం.మీ ఏజెంట్ ఎవరంటూ అధికారులే నేరుగా అడిగే దుస్థితి ఇక్కడి సొంతం. అలాగే లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు ఫిట్ నెస్ వంటి ఏ పని చేయించుకోవాలన్నా ఏజెంట్ ఉండాల్సిందే. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా దళారుల వద్దకు పోయి వారు చెప్పిన ఫీజులు చెల్లిస్తే పనులు చకచకా అయిపోతాయి. లక్షల్లో రోజువారీ ఆదాయం?'రవాణాశాఖ కార్యాలయంలో పైస్థాయి అధికారుల ఆదాయం రోజుకు లక్షల రూపాయల్లో ఉంటుందనేది బహిరంగ రహస్యం. ఆఫీసులో ఆయా అధికారి స్థాయిని బట్టి వాటాల పంపకం ఉంటుందని చెబుతారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు దాడులు

### ఎరువుల అమ్మకాలలో...
## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు
### ఏవో కొల్లి తిరుపతిరావు వెల్లడి




పాచిపెంటతెలుగు వెలుగు ప్రతినిధి

ఎరువుల డీలర్లు ఎరువుల అమ్మకాలలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీకృష్ణ ఎరువుల దుకాణమును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రైతులు వద్దు అనుకున్న ఎరువులను బలవంతంగా అంటగట్ట రాదని అన్నారు. స్థానిక కృష్ణ ఎరువుల డిపో లో ఎరువుల పంపిణీ పరిశీలించగా పి కోనవలస గ్రామానికి చెందిన రైతు కొట్టాడా సత్యనారాయణ మాట్లాడుతూ ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని, దుకాణదారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎరువులతో పాటు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. రైతుకు ఇచ్చే ఎరువుల ఉపయోగాలను కూడా రైతులకు తెలియజేయాలని రైతు ఏ పంటకు ఏ ఎరువు తీసుకు వెళుతున్నాడో కనుక్కొని సరియైన ఎరువులు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని లేనియెడల చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఏవో తిరుపతిరావు తెలిపారు.


### ఘనంగా డాక్టర్ ధనుంజయ
## నాయుడు జన్మదిన వేడుకలు



**కురుపాం** తెలుగు వెలుగు ప్రతినిధి

కురుపాం నియోజకవర్గం జిఎం వలస మండలం పెద్ద మేరంగి జంక్షన్లో ఎన్నో ఏళ్లుగా పేరు ప్రతిష్టలు పొందిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకే కాకుండా ఎక్కడ ఎక్కడ నుంచో వచ్చిన రోగులకు తమ వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తూ రోగులు రాలేనపక్షంలో ఇంటికి వెళ్లి వైద్యం అందించే ఆర్ఎంపీ డాక్టర్ పెంట ధనంజయ నాయుడు జన్మదిన వేడుకలు తమ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరు ప్రతిష్టలు పొందిన సాయిరాం ల్యాబ్ సిబ్బంది పలువురు గ్రామ అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శుభలయలో పూడికతీత పనులు చేపట్టాలి



హిరమండలం తెలుగు వెలుగు ప్రతినిధి

మేజర్ పంచాయతీ హిరమండలంలోని శుభలయ కాలనీలో కాలువల్లోని పూడిక తీత పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కాలువల్లో పూడిక నిండిపోవడంతో ఊరికి నీరు పోవడానికి వీలు లేక కాలువల్లో ఉండిపోవటంతో దోమలు నిలయాలుగా మారుతున్నాయి. రానున్న వర్షాకాలంలో ఇలా అయితే కాలువలు ఎలా ప్రవహిస్తుందని, మరింత మంది దీని వలన రోగాల బారిన పడే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించి నీరుని ప్రవహించే విధంగా కాలు వాల్లో పూడి క చేపట్టాలని కోరుతున్నారు.

## స్వయం సమృద్ధి జీవనం పై శిక్షణ



హిరమండలం తెలుగు వెలుగు ప్రతినిధి: ప్రముఖ ఆధ్యాత్మిక వైదిక గ్రామమైన కూర్మ గ్రామంలో స్వయం సమృద్ధి జీవనంపై శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ప్రత్యేక ప్రకటనలతో విడుదల చేశారు. అందులో జులై ఒకటి నుంచి 15వ తారీకు వరకు వర్ణ కళాశాల లో శిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరుగు తుందని అందులో భారతీయ సంస్కృతిని నెలకొల్పడం, స్వయం సమృద్ధి గ్రామాలను స్థాపించడం పూర్వపు వృత్తులను పునరుద్ధరించుట కోసమై ఈ ప్రయత్నం ఉద్యోగాలపై ఆధారపడకుండా పోషణ కోసమై స్వయం సమృద్ధిగా జీవించడం. వీటితో పాటు ఆధ్యాత్మిక శిక్షణ, సత్ప్రవర్తన, ఇంద్రియ నిగ్రహం, మనో ధైర్యం, బుద్ధి కుశలత, పరోపకారం, ఏకాగ్రత, క్రమమైన దైనందికచర్య మొదలగునవి యువకులకు శిక్షణ ఇవ్వబడుతా యని తెలిపారు వివరాలకు 77320 75 607 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.


## బెదిరించాలని చూస్తే - ఉన్న గోసిని ఊడగొడతాం.

**అడ్డతీగల** తెలుగు వెలుగు ప్రతినిధి




అడ్డతీగల మండల కేంద్రంలో 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలకు సంబంధించిన బహుళ అంతస్తు భవనాలు కి సంబంధించి జూలై మూడో తారీఖున రంపచోడవరం ఎస్ డి సి కోర్టులో ఎల్ టి ఆర్ కేసు వాయిదా ఉన్నందున దానికి సంబంధించిన ఫోటో ఎవిడెన్స్ తీసుకుంటుండగా కొందరు గిరిజనఏతరులు బెదిరింపులకు పాల్పడ్డారని, అంతేకాక శనివారం రాత్రి అడ్డతీగలలో కొందరు బైక్ మీద ఫాలో అవుతూ బెదిరించడానికి ప్రయత్నించారని ఇటువంటి తాటాకు చప్పట్లకు ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు భయపడరని,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్చరించారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బహులంతస్తులు కడుతున్న స్థానిక పంచాయతీ రెవెన్యూ అధికారులు వాళ్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలనే నాన్ ట్రైబల్స్ కి కొమ్ములు వస్తున్నాయని, అధికారులు ఇచ్చే చనువువలనే గిరిజనఏతరులు ఎటువంటి భయం లేకుండా ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి విచ్చలవిడిగా బహుళ అంతస్తు భవనాలు అడ్డతీగల కేంద్రంలో నిర్మించారని విమర్శించారు. ఆదివాసి ఉద్యమకారులనే బెదిరింపులకు పాల్పడుతూ ఉంటే ఇక సామాన్య ఆదివాసులకు గిరిజనఏతరుల నుండి రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గిరిజనఏతర మిత్రులారా ఆదివాసీలు శాంతి సభావికులని, దాన్నే అణువుగా చేసుకొని రెచ్చగొట్టాలని చూస్తే తర్వాత జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. స్వతంత్రం వచ్చి ఇన్ని దశాబ్దాలు గడుస్తున్నా ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి నాన్ ట్రైబల్స్ ఏజెన్సీకి వలసలు వచ్చి చట్ట విరుద్ధంగా అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్న, ఆదివాసి, ప్రభుత్వ భూములు కబ్జా చేసి వ్యవసాయలు చేస్తున్న శాంతియుతంగానే పోరాటం చేసాం గాని ఏ రోజు కూడా నాన్ ట్రైబల్స్ పై బెదిరింపులకు వెళ్లలేదని అది ఆదివాసులు యొక్క గాంధీయ వాదమని, అటువంటి ఆదివాసులను రెచ్చగొట్టాలని చూస్తే ఏజెన్సీలో పుట్టగతులు ఉండాలని హెచ్చరించారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు చట్టపరంగా అక్రమ కట్టడాలు కూల్చకుండా ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా వ్యవహరిస్తున్నారని దీనిలో భాగంగానే ఆదివాసి సంక్షేమ పరిషత్ దశలవారి శాంతియుత ఉద్యమానికి నాంది పలికిందని, ఈ శాంతి ఉద్యమం ఇలాగే కొనసాగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని లేదంటే ఆదివాసులు కూడా అవసరమైనప్పుడు తమ హక్కుల రక్షణ కోసం దేనికైనా తెగిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పీతా ప్రసాద్, లింగ బాబు తదితరులు ఉన్నారు.

### రోగికి ఆర్థిక సహాయం
## అందించిన హెల్పింగ్ హాండ్స్



**కొయ్యూరు** తెలుగు వెలుగు ప్రతినిధి

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, పెద గదబపాలెం పంచాయతీలోని కొత్తూరు గ్రామానికి చెందిన సుర్ల నాగరాజు కాళ్ళ వాపు కారణంగా నడవలేని స్థితిలో ఉన్నారు. హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి టి.మల్లేష్ ఆయనను సందర్శించారు. సంపత్ వినాయక ల్యాబ్ ప్రతినిధి తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా అందించిన నగదును హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి టి.మల్లేష్ సుర్ల నాగరాజుకు అందజేశారు.

## 21బాటిల్స్ డిఫెన్స్ మద్యం పట్టివేత



**తగరపువలస** తెలుగు వెలుగు ప్రతినిధి

విశాఖ జిల్లా ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఆదివారం ఎక్సైజ్ నేరముల తనిఖీల నిమిత్తం భీమిలి మండలం రాయపాలెం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా డిఫెన్స్ మద్యం అమ్ముతున్న పి కృష్ణవేణి ని అదుపులోకి తీసుకొని 21 డిఫన్స్ మద్యం బాటిల్స్ ను సీల్ చేసి ఆమెను అరెస్టు చేసి కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ తనిఖీలలో భీమిలి ఎక్సైజ్ సీఐ పి శ్రీనివాసరావు, మరియు ఎస్ ఐ లు బి.వెంకటరాజు, కే.అనుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై ఏడో తారీఖున జెండా ఆవిష్కరణ



నర్సీపట్నంతెలుగు వెలుగు ప్రతినిధి

మాన్యశ్రీ పద్మశ్రీ కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ పోచపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మాదిగ నర్సీపట్నం నియోజకవర్గ మారుడిపూడి సతీష్ చోడవరం నియోజక వర్గం ఇంచార్జీ పులిగుజుల రమణ చీడిగుమ్మల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో చీడిగుమ్మల పంచాయతీ లో జూలై ఏడో తారీఖున జెండా ఆవిష్కరణ కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా 31వ ఘనంగా జరపాలని చదువుకున్న విద్యావంతులకి మహిళలకు పీజీ డిగ్రీ చదువుకున్న యువకులు యువకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోంబాబు, చిన్నబాయి, క్షిష్ఠ, లక్షణ్, చంటి, నూకరాజు, చంటిబాబు, బాలరాజు, రాజు, చిన అప్పారావు, గణేష్, నూకరాజు, శివ, చరణ్ దుర్గప్రసాద్, సూరిబాబు, బ్రహజీ, అర్జున్, ప్రసాద్, రాజుబాబు, దొరబాబు, అప్పలనాయుడు, చిన్నొడు, రాము, శివ మాణ్రకం, భూలక్ష్మి, దేవుడమ్మ, జోగులమ్మ రామలక్ష్మీ, పెద్దలు, పిల్లలు మహిళలు పాల్గొన్నారు.

## జూలై 9 కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

అనకాపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి




వచ్చే నెల జూలై 9 న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం అనకాపల్లి పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే లోకనాథం, ఆర్.శంకర్రావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై జూలై 9 న దేశవ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 9 న సమ్మె జరగనున్నదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం



కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చింది. ఇవి తీవ్ర నష్టం కలిగిస్థాయిని. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా లేబర్ కోట్స్ తీసుకొచ్చిందని కార్మికులు 10 గంటల పెంపు సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా చేస్తుందని, కార్మికుల సమ్మె హక్కు బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని, తెలుగుదేశం ప్రభుత్వం ఎనిమిది గంటలు పని విధానం 10 గంటలకు, మహిళలకు రాత్రి షిఫ్ట్ డ్యూటీలు వేయడం, ఓవర్ టైం లే 70 గంటల నుంచి 144 గంటలకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిందని ఇది నిరుద్యోగులును పెంచే చర్యలని అన్నారు.

### ఇంటికి హౌస్ హెూల్డ్
## మ్యాపింగ్ కి మార్చుకునే ఆప్షన్




అమరావతి తెలుగు వెలుగు ప్రతినిధి

వివాహమైన మహిళను వారి కన్నవారి ఇంటి నుండి వారి భర్త వారి ఇంటికి హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ కి మార్చుకునే ఆప్షన్ సచివాలయంలో కల్పించడం జరిగింది. ఈ ఆప్షన్ తో పాటు పిల్లల్ని కూడా మ్యాపింగ్ మార్చుకునే ఆప్షన్ ఇవ్వడం జరిగినది.

## పదవీ విరమణ సందర్భంగా సత్కారం



**ఆమదాలవలస** తెలుగు వెలుగు ప్రతినిధి

అక్కులపేట ఉన్నత పాఠశాల సహాయకులు (సాంఘిక శాస్త్రం ) వారి పదవీ విరమణ సందర్భంగా పూజారిపేట టీడీపీ ఇంచార్జ్ బుడుమూరు గోవిందరావు దుశ్శాలువాతో సత్కరించి పదవీ విరమణ అనంతరం వారి సమయాన్ని చంద్రబాబు విజనరీ నాయకత్వం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు సహకరించే విధంగా లెజండరీ లీడర్ కూన రవికుమార్ కి (పి యు సి చైర్మన్, ఆమదాలవలస శాసన సభ్యులు ) తోడ్పాటు అందించమని కోరడమైనది.

## గ్రంథాలయములో చదవడం మాకిష్టం



**లావేరు** తెలుగు వెలుగు ప్రతినిధి

లావేరు శాఖా గ్రంథాలయములో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యార్థులు దిన, వార, మాస పత్రికలు చదివారు.కథలు చదివి వినిపించారు. అనంతరం యోగ ఆసనాలు విద్యార్థులతో వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, గ్రంథాలయ సహాయకులు టి వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి భారీ చేరికలు



**సంతబొమ్మాలి**తెలుగు వెలుగు ప్రతినిధి

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం, వసప, ఉప్పరపేట గ్రామస్తులు నరేంద్ర మోదీ ఈ రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం నచ్చి బీజేపీ పార్టీ లోకి సుమారుగా 60 కుటుంబాలు పార్టీలోకి చేరడం జరిగింది. ఆ కార్యకర్తలు, నాయకులందరికీ బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, జిల్లా సెక్రటరీ వలురౌతు ప్రసాద్, వసప సర్పంచ్ వలరౌతు ఆఫీస్, బీజేపీ నాయకులు మండ రామమూర్తి, మండల పూర్వ అధ్యక్షులు సిహెచ్ నరసింహామూర్తి, క్రియాశీలక సభ్యులు జాన్ కటారి, కాపల దమయంతి, క్రియాశీలక కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గున్నారు.

## శ్రీకాకుళం పట్టణం బీసీ విభాగ కమిటీ అధ్యక్షునిగా జి కృష్ణారావు నియామకం



**శ్రీకాకుళం** తెలుగు వెలుగు ప్రతినిధి

శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో పలు విభాగాల కమిటీలను ఆదివారం వైసీపీ అధిష్టాన వర్గం నియమించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు క్యాంపు కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం పట్టణ కమిటీ బీసీ విభాగం అధ్యక్షునిగా గద్దెబో యిన కృష్ణారావును నియ మించింది. పార్టీ కోసం తన సాయ శక్తుల కృషి చేస్తానని కృష్ణారావు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ మేరకు కృష్ణారావు మాజీ మం త్రిధర్మాన ప్రసాదరావు కు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర మంత్రి యువగళం రథసారథి నారా లోకేష్ తో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ



**శ్రీకాకుళం** తెలుగు వెలుగు ప్రతినిధి

ఏపీలో జులై 2వ తేదీ నుంచి ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న "సుపరిపాలనలో తొలి అడుగు" అంటూ ప్రతీ గ్రామాల్లో పర్యటన చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో మంగళగిరిలో గల తెదేపా కార్యాలయంలో టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో రాజకీయ తుఫాను!



హుస్నాబాద్, జూన్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ని యోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా భగ్గుమంది. రవా ణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాక్ప మాజీ ఎమ్మె ల్యే, బీఆర్ఎస్ నేత వొడితల సతీశ్ కుమార్ చేసిన తీవ్ర విమర్శలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక భావన ను పెంచుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారుసతీశ్ కుమార్ మీడియా సమావేశం కేవలం ఒక రాజకీయ దాడిగా కాకుండా, మంత్రి పొన్నం ప్రభాకర్ పాలన తీరు, హా మీల అమలులో ఆయన నిబద్ధతపై ప్రజల్లో నెలకొన్న సందేహాలకు అద్దం పడుతోందని అభిప్రాయపడుతున్నారు. 'షో పుటప్'లు, 'పీఆర్ స్టంట్స్'తో మంత్రి కాలం వెల్లబుచ్చుతున్నారన్న సతీశ్ కుమార్ వ్యాఖ్యలు ప్రజల్లో మంత్రిపైనే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపైనే నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయంటున్నారు. హామీల అమలులో వైఫల్యమా?సతీశ్ కుమార్ ప్రస్తావించిన ముఖ్యమైన అంశాలు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీల అమలులో వైఫల్యాన్ని స్పష్టం చేస్తున్నాయి. మెడికల్ కాలేజీ ఏర్పాటుపై మంత్రి మాట తప్పారన్న విమర్శలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఇచ్చిన హామీని ఇప్పుడు సాధ్యం కాదని మంత్రి మాట మార్చడం, 'మంత్రి తలుచుకుంటే మెడికల్ కాలేజీ రాదా?' అన్న సతీశ్ కుమార్ సూటి ప్రశ్న ప్రజల సందేహాలనే ప్రతిబింబిస్తోందిమెడికల్ కాలేజీ లేకుండా పీజీ సెంటర్ ఎలా సాధ్యమన్న అనుమానం, బీఆర్ఎస్ హయాం లో వచ్చిన వైద్య కళాశాలలు, సీట్ల సంఖ్యను పోలుస్తూ ప్ర స్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 2000 ఎంబీబీఎస్ సీట్లు కో ల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించడం కాంగ్రెస్ పాలన తీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అంతేకాకుండా, గౌరవె ల్లి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ప్రజాగ్రహానికి దారితీస్తోంది. ఎన్నికల ముందు నెల రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ప్రాజెక్టు, ఏడాదిన్నర గడిచినా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం మంత్రి చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది.గతంలో బీఆర్ఎస్ పనులు చే స్తుంటే కాంగ్రెస్ నాయకులు కేసులు వేయించి అడ్డుకున్నారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా ఆ కేసులను క్లోజ్ చే యించకపోవడం రాజకీయ లబ్ధి కోసమేనన్న అనుమానాలకు తావిస్తోంది. భూసేకరణలో రైతులను మోసం చేశారన్న ఆరోపణలు, హామీ ఇచ్చిన రూ. 30 లక్షలకు బదులు రూ. 17 లక్షలే ఇస్తున్నారని సతీశ్ కుమార్ స్పష్టం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుతోంది. గౌరవెల్లి ప్రాజెక్టులో కనీసం ఎండకాలంలోనైనా నీటిని నింపాలన్న విజ్ఞప్తిని పట్టించుకోకపోవడం భూగర్భజలాల సమస్యను తీవ్రతరం చేస్తుం దని ప్రజలు ఆందోళన చెందుతున్నారు'నా పనులు, మీ ప్రచారం'పై స్పందించని మంత్రిసతీశ్ కుమార్ చేసిన ఆరోపణల్లో అత్యంత కీలకమైన అం శం - తన హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను స్పష్టం చేయడం. 150 పడకల ఆసుపత్రి, మాతాశిశు ఆసుపత్రి, , వివిధ శాఖల కార్యాలయాలు, హైవే ప్రతిపాదన, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ వంటి అనేక పనులను తాను ప్రారంభించానని, కొన్ని పూర్తి చేశానని, కొన్ని ప్రతిపాదించానని సతీశ్ కుమార్ మీడియా ముందు వివరించారు.

## పాతపట్నం పంచాయతీ శివ శంకర్ కాలనీలో పర్యటించిన రేగేటి షణ్ముఖరావు

**పాతపట్నం** తెలుగు వెలుగు ప్రతినిధి

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న శివశంకర్ కాలనీలో శుభోదయం పాతపట్నం కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు రేగేటి షణ్ముఖరావు ఆయన మిత్ర బృందంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివశంకర కాలనీలో ఉన్నటువంటి పలు వీధులలో పర్యటించి ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ మేజర్ పంచాయితీలో పారిశుధ్యం పనులు పడకేసినట్టు ఉన్నాయని, పంచాయతీ పాలకవర్గం వీధులలో సందర్శించకపోవడంతో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉందని, మురికి కాలువలను శుభ్రం చేయించకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయక పోవడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ఆయనకు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం



కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎస్ఐ కంబాల శివాజీ రెడ్డి, సింగపురం మురళి, ఉత్తరాంధ్ర హ్యూమన్ రైట్స్ చైర్మన్ మంగి రామారావు, చిన్నారావు,యడ్ల గోవిందరావు, డకర ప్రకాష్ రావు, మజ్జి గిరిబాబు, తాడేల సంతోష్, గౌరీ శంకర్, వివి కుమార్, బోయిన భాస్కరరావు, దువ్వరి కామేశ్వరరావు, నూలు సోమేశ్వరరావు, పొట్నూరు భాస్కరరావు, పల్లి కూర్మారావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

**వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**పాతపట్నం** తెలుగు వెలుగు ప్రతినిధి


కూటమి ప్రభుత్వం త్రాగునీరు అందించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అసమర్థ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రమేయంతో ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టు ( వై.ఎస్.ఆర్. సుజలధార ) కు ఒక పాతపట్నం నియోజకవర్గానికే రూ 265 కోట్లు కేటాయించడం ఎంత గొప్ప విషయమని గుర్తు చేశారు. హిరమండలం మండలం నుండి ఇచ్చాపురం వరకు రక్షిత త్రాగునీరు అందించేందుకు సుమారు రూ 750 కోట్లు వ్యయంతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో పాతపట్నం నియోజకవర్గంలోని హిరమండలం మండలం నుండి త్రాగునీరు వెళుతున్నందున, తమ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు మంచి నీరు ఇప్పించవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరినప్పుడు, ఆయన తక్షణమే రూ 265 కోట్లు పాతపట్నం నియోజకవర్గానికి ప్రకటించారని తెలిపారు. ఇప్పుడు ఆ పనులు కూడా 98 శాతం పూర్తయ్యాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా, హిరమండలం వంశధార రిజర్వాయర్ నుండి పైప్లైన్ల ద్వారా తీసుకువచ్చే నీటిని పాతపట్నం నియోజకవర్గంలోని పాతపట్నం మండలం కాగువాడ గ్రామం వద్ద, అలాగే మెళియాపుట్టి మండలం మర్రిపాడు సి పంచాయతీ ఉల్లాసపేట గ్రామం వద్ద వాటర్ స్టోరేజ్ చేయడం జరిగుతుందని తెలియజేశారు. అయితే, ప్రస్తుత కూటమి నాయకులు పాతపట్నం నియోజకవర్గం వచ్చి కేవలం హంగులకూ, ఆర్భాటాలకూ, వైభోగాలకూ మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రజల త్రాగునీటి కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, వారి సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు.

## ఏపీ లో పది జాతీయ రహదారుల విస్తరణ - డీపీఆర్ తయారీకి కేంద్రం ఆదేశాలు

**988 కిలోమీటర్ల విస్తరణకు డీపీఆర్ తయారీకి కేంద్రం ఆదేశాలు - 2025-26 వార్షిక ప్రణాళికలో చేర్చిన మోర్త్**

**విజయవాడ**తెలుగు వెలుగు ప్రతినిధి

కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు 380 కిలోమీటర్ల ఎన్హెచ్-216ని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇందులో కత్తిపూడి నుంచి కాకినాడ వరకు 27 కిలోమీటర్లు ఇప్పటికే నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు వరుసలు చేయనున్నారు. మిగిలిన భాగం ప్రస్తుతం రెండు వరుసలు ఉండగా నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. కర్నూలు నుంచి నంద్యాల, కడప, రాయచోటి, పీలేరు, చిత్తూరు మీదుగా తమిళనాడులోని రాణీపేట వరకు ఉన్న ఎన్హెచ్-40ని కడప నుంచి చిత్తూరు జిల్లాలోని రంగంపేట క్రాస్ వరకు 148 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరించనున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్ట్ నుంచి సిర వరకు 99 కిలోమీటర్లు 4వరుసలు చేస్తారు. ఏపీ, కర్ణాటక సరిహద్దు నుంచి కదిరి, ముదిగుబ్బ మీదుగా



అనంతపురం వరకు 86 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరిస్తారు. ఇందులో కదిరి, ముదిగుబ్బల వద్ద బైపాస్‌లు కూడా ఉన్నాయి. పలమనేరు నుంచి కుప్పం మీదుగా తమిళనాడులోని కృష్ణగిరి సరిహద్దు వరకు 97 కిలోమీటర్లు వెయ్యనున్నారు.

## 2న నీరు విడుదల



**హిరమండలం** తెలుగు వెలుగు ప్రతినిధి

వంశధార ఎడమ కాలువల ద్వారా జులై 2వ తేదీన నీరు విడుదలకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల జిల్లా ఉన్నతాధికారుల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఈ ఖరీఫ్ కు నీటి విడుదలకు తీర్మానించుకున్నారు. ప్రస్తుతం వంశధార నదిలో నీటిని నిలువ ఉంచారు. ఆదివారం నిండుకుండలా వంశీధార నది నీరు కనిపిస్తుంది.

## శ్రీకాకుళంలో జులై 3న వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



శ్రీకాకుళం తెలుగు వెలుగు ప్రతినిధి

వచ్చే నెల జులై 3వ తేదిన శ్రీకాకుళం జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. మబుగాం క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ "రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" కార్యక్రమంపై కార్యాచరణ ఖరారు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర పార్టీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా వస్తారని పేర్కొన్నారు.

## నాటిన మొక్కలను తప్పక సంరక్షించాలి

**ఏపిఎం పైడి కూర్మారావు**



**బూర్జ** తెలుగు వెలుగు ప్రతినిధి

భూమి మీద సకల జీవరాసులకు ఆక్సిజన్ అందించి, వాతావరణ సమతుల్యానికి అందరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని తప్పనిసరిగా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మందస వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మహిళలకు తెలిపారు. ఆదివారం మం డల పరిధిలోగల పొత్తంగి గ్రామ సంఘంలో వన సంరక్షణ లో భాగం గా మహిళలతో మొక్కలు నాటించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చాలా సందర్భాలలో మొక్కలను నాటడం ఈ అన్ని సమస్యలకు కారణం నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించకపోవడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు కాంతమ్మ, విజయ,తో పాటు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమేష్, మంగమ్మ, లీగల్ కోఆర్డినేటర్ తారక మోహన్ , డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు,పొత్తంగి వి.ఓ.ఏ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న పవర్ కట్



**పాతపట్నం** తెలుగు వెలుగు ప్రతినిధి :

ఈనెల 30వ తేదీన సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డిఈఈ జి.శంకరరావు తెలిపారు. ఆర్.డి.ఎస్.ఎస్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం మండలం కొత్త చంగుడి, దశరథపురం, బైరాగిపేట గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ టెక్కలి డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు తెలిపారు.

## మన్ కి బాత్" కార్యక్రమాన్ని తిలకించిన బిజెపి నాయకులు



**కొత్తూరు** తెలుగు వెలుగు ప్రతినిధి

కొత్తూరు మండలం వసప బీజేపీ నాయకులు మండ రామ్మూర్తి నివాసంలో నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం తన మనసులో ఉన్న మాటలని ఈ దేశ ప్రజలతో పంచుకునే "మన్ కి బాత్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గున్నారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులతో కార్యకర్తలు, గ్రామస్తులు కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షులు బురడా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాద్,పూర్వ మండల అధ్యక్షులు సిహెచ్ నరసింహామూర్తి, వసప సర్పంచ్ వలు రౌతు ఆఫీస్, బీజేపీ నాయకులు మండ రామ్మూర్తి, జాన్ కటారి, కాపలా దమయంతి, బూత్ అధ్యక్షుడు అప్పలరాజు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గున్నారు.

# వేద దివస్ వేడుకలు నేడు

పెందుర్తి,తెలుగు వెలుగు ప్రతినిధి

:ఆషాడ శుద్ధ పంచమి పర్వ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం(నేడు) వేద దివస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సప్త ఋషి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం మాధవ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:45 గంటల నుండి సాయంత్రం వరకు పెద్ద గొల్లల పాలెం, దువ్వాడ రైల్వే స్టేషన్ దరి నున్న వేద పాఠశాల ప్రాం గణంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమం తలపె ట్టామన్నారు. దేశంలోనే తొలిసారిగా 1,116 మంది వేద, స్మార్త పండితులు 14 వేలసార్లు శ్రీ రుద్ర పారాయణ గావిస్తారన్నారు. నాలుగు వేద శాఖలు పారాయణలో ఉంటాయన్నారు. ఆస్తిక మహాశయులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేద, స్మార్త పండితుల శాంతి ఆశీర్వచనం పొందాలని మాధవ శర్మ కోరారు.

# చెరువులను రక్షించాలి

**కూటమి పాలకులు మాట నిలుపుకోవాలి**

**నెల్లిచెరువును పరిశీలించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు**



పార్వతీపురం,తెలుగు వెలుగు ప్రతినిధి

చెరువులను పరిరక్షించాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు. ఆదివారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల దాలినాయుడు తదితరులు పార్వతీపురంలో కబ్జాకు గురైన నెల్లి చెరువును పరిశీలించారు. చెరువులో పక్కా భవనాలను చూసి విస్తుపోయారు. ఈ సందర్భంగా మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న నెల్లిచెరువు కబ్జాకు గురికావడం బాధాకరమన్నారు. కళ్ళ ముందే పక్కా భవనాలు నిర్మితమవుతున్నా అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేల కోట్లాది రూపాయలు విలువైన చెరువును కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారన్నారు. ఇదే తీరు కొనసాగితే కొన్ని రోజులకు నెల్లిచెరువు కనుమరుగవుతుందన్నారు. ఇప్పటికే పార్వతీపురంలో దేవుడు బంధం బిళ్ళబంద లక్ష్మనాయుడు చెరువు, గోపసాగరం, కోదువాని బంధ, లంకెల చెరువు, తమ్మి నాయుడు చెరువు, పాత్రుడు గారి కోనేరు, బోటు వాని చెరువు ఇలా చెరువులన్నీ దాదాపు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. చెరువుల పరిరక్షణకు మాటిచ్చిన కూటమి నాయకులు తమ మాట నిలుపుకోవాలన్నారు. చెరువులు కబ్జా జరగటం వలన ఇప్పటికే పార్వతీపురంలో భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకులు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువులను రక్షించాలన్నారు. లేనిపక్షంలో తాము న్యాయ పోరాటం చేస్తామన్నారు. చెరువులు కబ్జాకు గురైన సమయంలో పనిచేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షన ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు నేడు నామినేషన్ల స్వీకరణ

**అధిష్ఠానం సూచించిన ఒక నేత దాఖలు?**

**బీసీ సామాజికవర్గానికే పదవి దక్కే అవకాశం?**

హైదరాబాద్,:తెలుగు వెలుగు ప్రతినిధి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకానికి ఆదివారం అధిష్ఠానం నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పార్టీ నేతల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని స్పష్టం చేసింది. నేతలు ఇదే రోజు సాయంత్రం 5 గంటలలోపు నామినేషన్ ఉప సంహరించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నది. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారిగా ఎండల లక్ష్మీనారాయణ, పరిశీల కురాలిగా కర్ణాటకకు చెందిన శోభ కరంద్లాజే వ్యవహరించనున్నారు. నామినేషన్ వేసే నేతనే.. దళపతి?

ఒకటి కంటే ఎక్కువ నామిషన్లు దాఖలైతే.. ఎన్నిక జరిగే అవకాశం ఉందని, ఒక్కరే దాఖలు చేస్తే, ఆ వ్యక్తే పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపడతారని పార్టీ వర్గాలు భవిస్తున్నాయి. మరోవైపు పదవి ఎవరికి కట్టబెట్టాలనే అంశంపై అధిష్ఠానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు, అధిష్ఠానం సూచించిన ఆ నేత మాత్రమే నామినేషన్ దాఖలు చేస్తారమనే ప్రచారం కూడా జరుగుతున్నది. దీంతో సోమవారం పార్టీ కార్యాలయానికి వచ్చి నామినేషన్ వేసే నేతనే, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అని కొందరు భావిస్తున్నారు. బీసీ సామాజికవర్గానికే పదవి? బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే. ప్రస్తుతం కిషన్‌రెడ్డి పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో అధిష్ఠానం బీసీ నేతకే పార్టీ రాష్ట పగ్గాలు అప్పగిస్తుందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. పదవిపై ఇప్పటికే అధిష్ఠానం రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్‌ను సంప్రదించగా, అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని తెలిసింది. దీంతో ఆ ఛాన్స్ బీసీ సామాజికవర్గానికి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంక ర్‌లో ఒకరికి వచ్చే అవకాశ ఉందని కొందరు నాయకులు అంచనా వేస్తున్నారు. లేదంటే.. అనూహ్యంగా గతంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సైతం రంగంలోకి దింపే అవకాశం ఉందని భావిస్తున్నాయి. తాను అధ్యక్ష రేసులో లేనని ఇప్పటికే బండి సంజయ్ మీడియా ముఖంగా ప్రకటించినప్పటికీ, పార్టీ ఆదేశిస్తే ఆయనకు ఆ పదవి నిర్వహించక తప్పదనే అభిప్రాయమూ పార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నది. ఒకవేళ బీసీ నేతలను దాటి అధిష్ఠానం పదవి కట్టబెట్టాలనుకుంటే.. ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావుకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని

# ఐదవ వార్డ్ లోజనసేన టిడిపి శ్రేణుల మధ్య కోల్డ్ వార్

**మారికవలసలో మద్యం షాపులను**

**వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కిన స్థానికులు.**



మధురవాడ,తెలుగు వెలుగు ప్రతినిధి

జీవీఎంసీ ఐదవ వార్డ్ పరిధిలోజనసేన టిడిపి శ్రేణుల మధ్య కోల్డ్ వార్ కు నూతనంగా వెలియనున్న మద్యం దుకాణం కారణమయ్యింది. మధురవాడ మారికవలస జంక్షన్ శారదానగర్ ప్రాంతంలో ప్రస్తుతం నడుస్తున్న మద్యం దుకాణం వలన స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నామని మళ్లీ వేరొక మద్యం షాపు కూడా ఇదే కూడలిలో అనుమతులు ఇవ్వడం అన్యాయమని మద్యం షాపులను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు జనసేన ఐదవ వార్డ్ అధ్యక్షులు దేవర శివ నాయకత్వం వహించడంఅక్కడ ప్రస్తుతం మద్యం దుకాణం నిర్వహిస్తున్న ఇంటి యజమాని టిడిపి నేత మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబుది కావడంతో కూటమి నేతలతో పాటు కార్యకర్తల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. మంచి ఉద్దేశంతో నిరసన ప్రదర్శన చేపట్టినప్పటికీఅధికార పార్టీకి అపకీర్తి తెచ్చిపెడుతుందని అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలో పాల్గొన్న నేతలకు హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో నిరసన ఫోజులిచ్చి కాస్తా ఫోటోలకు ఫోజులిచ్చి వెను తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు గుసగుస లాడుకుంటున్నారు.

# కొలువు తీరిన పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్ నూతన కార్యవర్గం



పెందుర్తి,గ్రేటర్ టుడే:జీవీఎంసి 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలో ఉన్న "కంఫర్ట్ హోమ్స్ "బహుళ అంతస్తుల సముదాయం 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ ప్రాంతంలో విశేష ప్రాచుర్యం కలిగిన ఈ సముదాయం పలు సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవాలతో మమేకమవుతుండడం విశేషం. ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఐ శేషకుమార్, ఉపాధ్యక్షునిగా కె చిన్నారావు, కార్యదర్శిగా బులుసు కాళికేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ రవీంద్ర, కోశాధికారిగా కె అశ్విన్ కుమార్, సభ్యులుగా ఎవి నాగభూషణరావు, ఎన్ మహేష్, ఎస్ పరదేశి నాయుడు, టిఎన్ సత్యవర్మ, టి.నాగభూషణరావు ఎంపికయ్యారు. శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ...ఇక కాంప్లెక్స్ లో కొలువుతీరిన శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ అధ్యక్షురాలిగా కుసుమ జ్యోత్స్న వెంకట నాగజ్యోతి, ఉపాధ్యక్షునిగా ఎంవిఆర్ మూర్తి, కార్యదర్శిగా దివ్య, సంయుక్త కార్యదర్శిగా జి శ్రీనివాసరావు, కోశాధికారిగాకె శ్రీనివాస శర్మ, సభ్యులుగా వెంకటరావు, వి రాజేశ్వరి, ఎ పద్మ, సిహెచ్ వి ఎస్ ఎన్ ప్రసాద్, పి ఉమామహేశ్వరరావు, జ్యోతి, హరి శారద,జి శ్రీనివాసరావు, టి శ్రీదేవి ఎంపికయ్యారు.

# హీటెక్కిన కాంగ్రెస్ వార్

వరంగల్,తెలుగు వెలుగు ప్రతినిధి

: వరంగల్ కాంగ్రెస్‌లో పొలిటికల్ వార్ మరిం త హీట్ ఎక్కింది. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దంపతులు గత కొంతకాలంగా స్టేషన్ ఘనపూర్, పరకాల ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు దుమారం లేపాయి. ఈ అంశంపై ఆ ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కొండా మురళి వ్యతిరేక వర్గ కాంగ్రెస్ నేతలు దంపతుల వైఖరిపై పీసీసీ, క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారుఈ క్రమంలో శనివారం కొండా మురళి గాంధీభవన్‌కు వెళ్లి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవిని కలిసి పార్టీ నేతలపై తమకు ఎంతో గౌరవం ఉందని, అయితే తమను ఇబ్బంది పెట్టే విధంగా వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరిని తప్పుపడుతున్నామే తప్ప పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంతో గౌరవం అని, తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరు పేజీల లేఖను అందజేశారు. అయితే వారం రోజుల్లో ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ ఇవ్వాలని కొండా మురళికి క్రమశిక్షణ కమిటీ నోటీసు జారీ చేసింది. ఇదిలా ఉంటే ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కూడా చైర్ పర్సన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కొందరు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు ప్రత్యేకంగా బేటి అయ్యారు. కొండా మురళి క్రమశిక్షణ కమిటీకి అందజేసిన లేఖలోని అంశాలపైనే చర్చించినట్లు ప్రచారం సాగుతోంది. ఆరు పేజీల లేఖలో కొండా మురళి ఏయే అంశాలు అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లారు, వాటిపై తాము ఎలా స్పందించాలని అని చర్చించినట్లు తెలుస్తున్నది. క్రమశిక్షణ కమిటీ కొండా మురళికి వివరణ కోరుతూ నోటీసులు జారీ చేస్తే.. సంజాయిషీ ఇవ్వకుండా, తమపై ఫిర్యాదు చేయడం ఏమిటని, ఈ వ్యవహారంపై అధిష్ఠానానికి, క్రమశిక్షణ కమిటీకి కలిసికట్టుగానే ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.. కొండా మురళిని ఉద్దేశిస్తూ తీవ్ర పదజాలంతో మాట్లాడటం పొలిటికల్ వార్‌కు మరింత ఆజ్యం పోసినట్టుగా చెపుతున్నారు. ఈ నేపథ్యంలో కొండా మురళి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారారని, ఆయనపై గట్టిగానే ఫిర్యాదు చేయాలని కాంగ్రెస్ నేతల బేటీలో నిర్ణయించినట్లు ప్రచారం సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో జనగామ మినహా మిగిలిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠంగా ఉన్నదనుకున్న నేపథ్యంలో కొండా వర్సెస్ ఇతర ఎమ్మెల్యేల ఫిర్యాదుల వ్యవహారం రచ్చకెక్కడంతో అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



గాజువాక,తెలుగు వెలుగు ప్రతినిధి

చదువుతో పాటు లక్ష్యాన్ని నిర్దేశించుకొని భావి భారత పౌరులురుగా ఎదగాలని సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ కోరారు. జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాజువాక క్లబ్ ఫంక్షన్ హాల్లో ప్రతిభ పురస్కార ప్రదానోత్సవం-2025 పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘం చైర్మన్ ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మావూరి వెంకటరమణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో పురస్కారాల ద్వారా వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేవాంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక భారంతో చదువుకు దూరం కాకూడదని అటువంటి వారికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వందలాది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తరలి వచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బొమ్మన సత్యరాజ్ కుమార్,కార్యదర్శి చల్లా నాగేశ్వరరావు, మావూరి రామారావు,కాలెపు సదాశివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# మార్కెట్ వాల్యూపై ఇంటి పన్ను లెక్కింపు దుర్మార్గం

**సామాన్య ప్రజల ప్రయోజనాలు కేంద్ర బిందువుగా విధానాలు వుండాలి**

**విశాఖపట్నం అభివృద్ధి- నిధులు -సంస్కరణలు అంశంపై సదస్సు**



విశాఖపట్నం,తెలుగు వెలుగు ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "విశాఖపట్నం అభివృద్ధి- నిధులు- సంస్కరణలు" అంశంపై సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న విశ్రాంత ఆచార్యులు సి. రామచంద్రయ్య మాట్లాడుతూ సరిగ్గా నిలబడే పునాది లేకపోయినా గాల్లోకి ఎగురుదామనే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని నగరాల్లో ఫ్లైఓవర్లు, మెట్రో రైళ్లు ఎన్ని వచ్చినా రద్దీ తగ్గదని హైదరాబాద్ అనుభవాలు తెలుపుతున్నాయని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థ మాత్రమే దీనికి పరిష్కారమని ప్రజారవాణా తీసుకొచ్చినట్లయితే రద్దీ, ప్రమాదాలు, కాలుష్యం, అసహనం వంటివి తగ్గుతాయని ప్రజా రవాణా వ్యవస్థ ప్రజల్ని ఐక్యం చేస్తుందని వ్యక్తిగత రవాణా వ్యవస్థ ప్రజల్ని వేరు చేస్తాయని మెట్రో రైళ్ళ వలన ఖర్చు ఎక్కువ ఉపయోగించుకునే ప్రజల సంఖ్య తక్కువ అని తెలిపారు. పరిశు భ్రమైన మంచినీరు అందించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని సింగపూర్ నమూనా గురించి పదేపదే వల్లించే నేతలు ఆ సింగపూర్ లో అమలవుతున్నటువంటి రవాణా మంచినీటి సదుపాయం కల్పన వంటి వాటిని ఇక్కడ అమలు చెయ్యాలని మార్కెట్ వాల్యూ మీద ఇంటి పన్ను లెక్కించడమనేది అత్యంత దుర్మార్గమైన చర్య సామాన్య ప్రజల ప్రయోజనాలు కేంద్ర బిందువుగా విధానాలు ఉండాలని ఆయన అన్నారు. జీవీఎంసీ సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి. గంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పెద్ద నగరమైన విశాఖపట్నం రాష్ట్ర విభజన తర్వాత గత పది ఏళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోగా వున్న ఐటి పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి ఉందని విశాఖపట్నానికి వెన్నెముక వంటి స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి పెడుతున్నారని రాష్ట్ర ఖజానా నుండి గత దశాబ్ద కాలంలో ఒక రూపాయి కూడా జీవీఎంసీకి ఇవ్వలేదు సరి కదా జీవీఎంసీ పన్నుల ఆదాయం 350 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాడుకొంది తప్ప జీవీఎంసీకి ఇవ్వలేదని దీంతో పాటు వృత్తి పన్నుద్వారా జీవీఎంసీకి ఏడాదికొచ్చే 60 కోట్లు ఆదాయం రాష్ట్ర బడ్జెట్లోకి తరలించుకుపోతోందని దీనిఫలితంగా నిధులు లేక అప్పులు ఊబిలోకి జీవీఎంసీ కూరుకు పోవడమే కాక ప్రజలపై మరిన్ని భారాలు పడేటట్లు ఆస్తి విలువ ఆధారిత పన్నును తీసుకొచ్చారని ఇంకా మంచినీరు మురుగునీరు వంటి వాటిని కూడా ప్రైవేటుపరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. పట్టణ పౌర సమైక్య కన్వీనర్ సిహెచ్ బాబురావు మాట్లాడుతూ యోగా దినం సందర్భంగా విశాఖపట్నం వార్తల్లోకి ఎక్కిందని ఆరోగ్యం కోసం యోగా మంచిదే కాని పట్టణ ప్రజలకు సరైన ఉపాధి పరిశుభ్రమైన మంచినీరు ఉండడానికి ఇళ్ళు లాంటివి లేకపోతే ప్రజలు ఎలా ఆరోగ్యంతో ఉంటారని అందువలన ముందు వాటి సంగతి ఆలోచించాలని ఒకప్పుడు పోస్టల్ కాలనీ బ్యాంకు కాలనీ ఎలక్ట్రిసిటీ కాలనీ వంటివి ఉండేవని వీటిని ప్రభుత్వం ప్రోత్సహించేదని ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి గృహ నిర్మాణం వెళ్ళిపోయిందని జీవీఎంసీ లాంటి స్థానిక సంస్థలను దిగజార్చి ప్రభుత్వాలు పెత్తనం చేస్తున్నాయని పౌర సేవలన్నింటిని ప్రైవేట్ పరం చేసి చార్జీలు వసూలు చేస్తున్నాయని ఇదే కొనసాగితే మునిసిపల్ కార్పొరేషన్ కాస్తా మునిసిపల్ కంపెనీగా మారుతుందని మార్కెట్ విలువ ఆధారంగా ఇంటి పన్ను వేయడం అనేది దుర్మార్గమని ఇళ్ల పట్టాలు లేనివారికి రెట్టింపు ఆస్తి పన్ను విధించబూనడం మరింత దుర్మార్గమని స్మార్ట్ మీటర్లు తేవడం ద్వారా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరుగుతాయని కరెంటు రేటు పగలు ఒక లాగా కరెంటు ఎక్కువగా వాడే రాత్రి సమయాల్లో మరింత ఎక్కువ రేటు ఉంటుందని ప్రజల జేబులు కొల్లగొట్టే పౌర సదుపాయాలను వ్యాపార వస్తువులుగా మార్చేస్తున్న పద్ధతిని ప్రజా ఉద్యమాలు ద్వారా త్రిప్పి కొట్టాలని అలా ఉద్యమించడం ద్వారానే చెత్త పన్నును రద్దు చేయించగలిగామని కావున పౌరులంతా ఐక్యమై ఉద్యమించాలని కోరారు. జీవీఎంసీ సీపీఐ ఫ్లోర్ లీడర్ ఏ జె స్టాలిన్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కౌన్సిల్ కున్న ప్రాధాన్యత ఇప్పుడు లేదని నిర్ణయాలన్నీ ఎక్కడో జరిగి జీవీఎంసీ పై రుద్దడం జరుగుతోందని మార్కెట్ వాల్యూ ఆధారిత పన్నును కచ్చితంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారుసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సెక్రటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగర అభివృద్ధి అజెండాలో మధ్యతరగతి వారితో బాటు మురికి వాడల ప్రజల సమస్యలను కూడా అభివృద్ధిలో ప్రధాన అజెండాగా తీసుకురావాలని పోరాడితేనే హక్కులు వస్తాయని ఆయన తెలియజేశారు. వార్వా అధ్యక్షులు ఎన్. ప్రకాశరావు మాట్లాడుతూ చెత్త పన్ను, యు జి డి పన్ను వంటి వాటిపై వార్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ఉద్యమాలు గురించి తెలిపారు. నివాస్ కార్యదర్శి పిట్ట నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజల మీద మరిన్ని భారాలు వేస్తూ ప్రైవేటు వారికి దోచిపెట్టే రీతిలో జీవీఎంసీ నడుస్తోందని ప్రజలపై భారాలు పడకుండా ఉండేటట్లుగా కృషి చేయాలని అందుకు మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ పి. మధు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల మీద ఆస్తి పన్ను మీద రాబోయే కాలంలో విశాఖపట్నంలోని కలిసొచ్చే పౌర సంఘాల్ని కలుపుకొని భారీ సదస్సు నిర్వహించడం ద్వారా ప్రజల్ని చైతన్యవంతులు చేయాలని తెలిపారు. ఈ సదస్సు కు తొలుత విజ్ఞాన కేంద్రం పరిశోధనా విభాగం బాధ్యులు డాక్టర్ కె. పద్మ ఆహ్వానం పలకగా విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల ఇంచార్జ్ జి ఎస్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

# ప్రవేట్ విద్యాసంస్థల్లో నిలువు దోపిడీ




నిర్మల్ : బుడిబుడి నడకలు వేసి చిన్నారికి ప్లే స్కూల్లో ఫీజు 30000. దీనికి తోడు పుస్తకాలు నోటు కు బెల్టు బూట్లు ఇతర వస్తువుల పేరుతో మరో 10,000 చెల్లిస్తే అని అడ్మిషన్లు. ఇంత ఫీజు చెల్లించిన స్కూల్లో చిన్న పిల్లలకు ఆట స్థలాలు లేవు ఇరుకైన గదులు, కనీస సౌకర్యాలు కూడా కరువైన ఈ పాఠశాలలో వేల రూపాయల ఫీజును తీసుకుంటున్నారుఇక కార్పొరేటర్ ఇస్తాయి టెక్నో స్కూల్ పేరుతో ఉన్న పాఠశాలలో అడ్మిషన్ కోసమే 2000 తీసుకుంటూ క్లాసులు బట్టి 30000 నుంచి 90 వేల వరకు రెసిడెన్షియల్ రెసిడెన్షియల్ స్కూలు అడ్మిషన్లు తీసుకోగా వచ్చిపోయే వారికి 50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇది నిర్మల్ జిల్లా కేంద్రంలో ఒక్క పాఠశాలలో జరుగుతున్న ఉదాహరణ ఇటువంటి పరిస్థితి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలలో విద్య పేరుతో అధిక ఫీజులు వసూ లుచేసి దోపిడికి పాల్పడుతున్న అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. నిర్మల్ జిల్లా కేంద్రతోపాటు బైంసా ముధోల్ బా సర్ కుంటాల లోకేశ్వరం సారంగాపూర్ న ర్సాపూర్ కుబీర్ సోన్ లక్ష్మణ్ చందా మా మడ తదితర మండలాల్లో మొత్తం 268 ప్రై వేటు పాఠశాలలు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.ఈ పాఠశాలలో సుమా రు 13451 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్లే స్కూల్లో తో పాటు ప్రాథమిక పాఠశాల అప్పర్ ప్రైమర్ స్కూల్ హై స్కూల్స్ నిర్వహిస్తున్న వారు ఎల్కేజీని మొదలుకొని పదో తరగతి వరకు జిల్లాలో పాఠ శాల నిర్వహిస్తూ టెక్నో కార్పొరేట్ కొత్త కొత్త పేర్లతో ప్రవేశాలు తీసుకుని తల్లిదండ్రులను నమ్మించి ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. పుస్తకాలు వస్తువుల పేరుతో వ్యాపారంనిర్మల్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డొనేషన్ ఫీజు తో పాటు స్కూల్ ఫీజు హాస్టల్ ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు తమ పాఠశాలలోని విద్యార్థి కావాల్సిన వస్తువులను పుస్త కాలను విక్రయించి వ్యాపార దందాకు తెరలేపుతున్నాయి. విద్యార్థి స్థాయిని బట్టి పుస్త కాల బరువు పుస్తకాలు ఉండాలని నిబంధన ఉన్న చిన్న పిల్లలకు మోతాదుకు మించి పుస్తకాలు నోట్ పుస్తకాలు కొనుగోలు చేయాలని అవి తమ పాఠశాలలోని దొరుకుతాయని తల్లిదండ్రులకు చెప్పి అధిక ధరల తో కొనుగోలు చేస్తున్నారు.నోట్ పుస్తకాలతో పాటు బెల్టు బూట్లు బ్యాగు గొడుగులు ఇతర మెటీరియల్ సామాగ్రిని పాఠశాల ఆవరణలోని నిల్వ ఉంచి వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు. వీటిని బయట కొనుగోలు చేయకుండా కట్టడి చేస్తున్నారు. బయట మార్కెట్ కంటి ఈ పాఠశాలలో కొనుగోలు చేసిన ఈ వస్తువుల ధరలు రెట్టింపు ఉన్నాయని విద్యా ర్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.ఇలా విద్యార్థి స్థాయిని బట్టి వస్తువుల పేరుతో 3000 నుంచి 10000 వరకు సామాగ్రి కొనుగోలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుం ది స్కూల్ డ్రెస్సులు సైతం వారే సరఫరా చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలకు స్కూల్ బస్సులు ఏర్పాటు చేసి తమ బస్సుల్లోనే రావాలని అందుకు తాము నిర్వహించిన బస్సు చార్జీ చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు.పిల్లల చదివే ముఖ్యమని భావిస్తున్న తల్లిదండ్రులు మంచి చదువులు చెప్పే పాఠశాలలకు వెళ్లి తమ పిల్లలను పాఠశాలలో చేర్పిస్తే ఆర్థిక దోపిడి గురై అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా సామాన్య మద్ద తు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో చదివించే సొమ్ముతో లేకపోవడంతో తమ పిల్ల లకు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశపడిన అది సాధ్యం కాకూడదు సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొందరు తల్లిదం డ్రులు పేర్కొంటున్నారు.విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు బోధన వృత్తి విద్యారత ఉండా లని పాట స్థలం డైనింగ్ హాలు విశాలమైన తరగతి గదులు ఇలా అన్ని వసతులు పర్యవేక్షించవలసిన విద్యాశాఖ అధికారులు వాటి జోలికి వెళ్లడం లేదు. నిర్మల్ బైంసా ముధోల్ ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే విద్యార్థి సంఘాల నేతలు ప్రైవేటు పాఠశాలలో అక్రమంగా నిల్వచేసిన పుస్తకాలు ఇతర సామాగ్రిని పట్టుకొని అధికారులకు ఫిర్యాదు చేసిన వారు తాత్కాలిక చర్యలు తప్ప శాశ్వత చర్యలు చేపట్టడం లేదని విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్ట ఎందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు విందు

### అమరావతి క్వాంటం వ్యాలీ వర్క్ షాప్ లో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖ ఐటీ, బహుళ జాతి సంస్థల ప్రతినిధులు

### రేపు విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్



అమరావతి తెలుగు వెలుగు ప్రతినిధి

అంతర్జాతీయ ఐటీ, బహుళజాతి కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విందు ఇచ్చారు. అమరావతి లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై సోమవారం జరగనున్న నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన దిగ్గజ ఐటీ సంస్థల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు తన నివాసంలో డిన్నర్ ఇచ్చారు. ఆయా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.సీఎం విందుకు హాజరైన ప్రముఖులు : సీఎం చంద్రబాబు ఇచ్చిన విందుకు హాజరైన ప్రముఖుల్లో టిసిఎస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ వి రాజన్న, మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, వార్నర్ బ్రదర్స్ ఇండియా ఇన్నోవేషన్ సెంటర్ హెడ్ మనీష్ వర్మ, భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ s అస్ట్రా జెన్గా ఎండీ ప్రవీణ్ రావు, ఐబీఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్, కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.





# తోట చంద్రయ్య లాంటి కార్యకర్తల ప్రాణత్యాగాల వలనే మనం గెలిచాం.

### ఈ విజయాన్ని ఇలాగే కొనసాగించాలంటే కార్యకర్తల్ని కాపాడుకోవాలి

### ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి తెలుగు వెలుగు ప్రతినిధి

: టీడీపీ కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మనం సాధించిన విజయం పార్టీ కార్యకర్తల కష్టం అని సగర్వంగా చెప్పగలను. తోట చంద్రయ్య లాంటి కార్యకర్తల ప్రాణత్యాగాల వలనే మనం గెలిచాం. ఈ విజయాన్ని ఇలాగే కొనసాగించాలంటే.. కార్యకర్తల్ని కాపాడుకోవాలి. మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. ఫేక్ హామీలతో నాడు అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దుర్మార్గమైన పాలన సాగించాడు. టీడీపీ నేతల్ని రకరకాలుగా ఇబ్బందులకు గురిచేశాడు. తప్పుడు కేసులు, అరెస్టులతో వేధించారు. వాటన్నింటిని ఎదుర్కొని అఖండ విజయంతో అధికారంలోకి వచ్చాం. అమరావతి, పోలవరం పనులను మన అధినేత చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారు. తల్లికి వందనం సాధ్యం కాదు అన్నప్పటికీ చేసి చూపించిన ఘనత మనకే సాధ్యమైంది. యోగాంధ్ర ప్రతిష్టాత్మకంగా తీసుకుని 27ప్రపంచ రికార్డులు సాధించి ప్రపంచ పటంపై రాష్ట్రాన్ని సగర్వంగా నిలిపాం. 2029 ఎన్నికలలో గెలవడమే కాదు. మూడు నాలుగు దశాబ్దాల పాటు పార్టీ అధికారంలో ఉండేలా ప్రజల్లోకి వెళ్లాలి. ప్రపంచంలో ఎక్కడ లేని పార్టీ వ్యవస్థ మన పార్టీకి మాత్రమే ఉంది. కోటి సభ్యత్వాలతో దేశంలోనే ఏ పార్టీకి లేని ఘనత సాధించాం.




### భీమిలి జోన్ సిఐటియు

## అధ్యక్షులుగా ఆర్ఎస్ఎన్ మూర్తి



భీమునిపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి

భీమిలి జోన్ సిఐటియు కమిటీ అధ్యక్షులుగా ఆర్ఎస్ఎన్ మూర్తి, కార్యదర్శిగా ఎస్ అప్పలనాయుడు ఏకగ్రీవంగా భీమిలి జోన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. వీరికి పలు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

### రాజకీయ నాయకుడు అంటే

## ప్రజలతో ప్రజల మధ్య ఉండాలి.



అమరావతి తెలుగు వెలుగు ప్రతినిధి

టీడీపీ కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుడు అంటే ప్రజలతో, ప్రజల మధ్య ఉండాలి. ప్రజా సేవకోసం పనిచేయాలి. గత పాలకులు ప్రజాసేవను విస్మరించి ఆర్థిక దోపిడీ, ఆర్థిక విధ్వంసానికి పాల్పడ్డారు. రాష్ట్రాన్ని ఆపుల ఊబిలోకి నెట్టారు. సమర్థుడైన నేత ముఖ్యమంత్రిగా నేడు ఉన్నారు కాబట్టే ఆరు నెలల్లో గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం నుండి బయట పడగలిగాం. అభివృద్ధి సంక్షేమంతో పాటు ఆర్థిక శాఖపై నిత్యం చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టి సమీక్షలు నిర్వహించారు. గత పాలకులు దాదాపు 10 లక్షల కోట్లకు పైగా అప్పు పెట్టిపోయారు. 95 కు పైగా కేంద్ర పథకాలను ఆపేశారు.. కేంద్ర నిధులను దారి మళ్లించారు. ఆ డబ్బులు రూ. 14,479 కోట్లు మేము చెల్లించి మళ్లీ 75 కేంద్ర పథకాలను పున:ప్రారంభించాం. ఉద్యోగుల బకాయిలను కూడా వాడుకుంటే.. మేము అధికారంలోకి వచ్చాక రూ 10,925 కోట్లు చెల్లించాం, వర్క్ బిల్లులు చెల్లించకుండా పోతే మేము వచ్చాక రూ. 14,810 కోట్లు చెల్లించాం. ఇలా జగన్ రెడ్డి పెట్టిపోయిన బకాయిలు ఎన్నో నేడు చెల్లించాం. కేసుల కోసం జగన్ ఢిల్లీ పర్యటనలు చేశారు తప్ప.. 22 మంది ఎంపీలను పెట్టుకొని నాడు జగన్ రెడ్డి రాష్ట్రం కోసం చేసిన మేలు ఒక్కటి లేదు. నేడు చంద్రబాబు నాడు ఢిల్లీ వెళితే రాష్ట్రానికి జరుగుతున్న మేలును ప్రజలే గమనిస్తున్నారు.

## కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం మన అదృష్టం...

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



అమరావతితెలుగు వెలుగు ప్రతినిధి

టీడీపీ కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల అరాచకం విధ్వంసానికి చలో ఆత్మకూరు ఘటనే ఉదాహరణ..అందుకే ఏ ఎన్నికల్లో ఏ రాష్ట్రంలో లేని విధంగా 94% స్ట్రైక్ రేట్ తో ప్రజలు మనల్ని గెలిపించారు. గత ఐదేళ్ల విధ్వంసక పాలనలో ప్రజలు ఎలా ఇబ్బంది పడ్డారో మనం చూశాం. ప్రజలు సుపరిపాలనను కోరుకుంటున్నారు. సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారు. వారికి అనుగుణంగా వారి ఆశలు, ఆశయాలను అర్థం చేసుకొని మనం ముందుకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం మన అదృష్టం. ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలి. ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా మన నాయకుడు ముందుకు వెళ్తున్నారు. ఆయ ఆలోచనలకు అనుగుణంగా పేదరికంలేని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలి. గత పాలకులు అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదావరిలో ముంచారు. లేకుంటే ఈపాటికి పోలవరం పూర్తి అయ్యేది అవకాశం ఉన్నా.. జగన్ రెడ్డి నాశనం చేశాడే కాని పూర్తి చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వానికి కేంద్రం సహకారం అందిస్తుంది. 2027 లోపు పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. అమరావతిని పూర్తి చేస్తాం. రైల్వేజోన్ గురించి కాని వైజాక్ స్టీల్ ప్లాంట్ గురించి కాని గత పాలకులు నోరెత్తిన పాపాన పోలేదు. 22 మంది ఎంపీలు ఉండి చేసింది ఏమీ లేదు.

## కూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



గాజువాక తెలుగు వెలుగు ప్రతినిధి

గాజువాక గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా ఆదివారం కూర్మావతారంలో స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. గాజువాక హై స్కూల్ రోడ్డులోని గౌరీ సేవా సంఘం లో జగన్నాథుని రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. రథోత్సవ వేడుకల సందర్భంగా పూజా కార్యక్రమాలలో పుర ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమాలు గాజువాక గౌరీ సంఘం అధ్యక్షులు సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి చదరం నూకరాజు, కోశాధికారి గౌరవ అధ్యక్షులు శిలపరశెట్టి నారాయణమూర్తి, ఉప కార్యదర్శి బీశెట్టి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు బొడ్డేడ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్డి పరశురాం మరియు మహిళా కమిటీ పూజలలో పాల్గొన్నారు.

## చంద్రబాబు సారథ్యంలో సుపరిపాలే లక్ష్యంగా ప్రతి నాయకుడు ముందుకు అడుగు వేయాలి



అమరావతి తెలుగు వెలుగు ప్రతినిధి

టీడీపీ కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు. అయిన మాట్లాడుతూ ప్రజా నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సుపరిపాలే లక్ష్యంగా ప్రతి నాయకుడు ముందుకు నడిచి 2029 గెలుపు ధ్యేయంగా మనందరం పని చేయాలని, అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక బీసీబిడ్డనైన నాకు అవకాశం కల్పించడం బీసీలందరికి ఇచ్చిన గౌరం. పేద, బడుగు బలహీన వర్గాల పట్ల చంద్రబాబుకు ఉన్న ప్రేమ ఆపారమైనది. వారి ఉన్నతే మన అధినేత లక్ష్యమని, స్థిరమైన నాయకత్వం ధృడమైన నాయత్వం మనకు చంద్రబాబు, యువనేత నాయకులు కలిసి పనిచేయాలి. ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు మనం చేస్తున్న మేలును తెలియజేయాలి సుపరిపాలను ఎళ్లకాలం కొనసాగేలా కృషి చేయాలి. అరాచకాన్ని పాతాళం పాతిపెట్టి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీకి ప్రజలు అండగా ఉండేలా మన కార్యక్రమాలు ఉండాలని ఆయన కోరారు.

# మా నినాదం 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ'!

హైదరాబాద్,: 'మేకిన్ ఇండియా' కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వ నినాదం, లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం హైటెక్స్‌లో 'ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో(ఐఐటీఈఎక్స్) 2025' ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణ ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (ఐఐపీ) కంపౌండ్ మల్లీ గ్రోత్ రేటు (సీఎంజీఆర్) 2.9 శాతం నమోదు కాగా జాతీయ సగటు 0.52 శాతం మాత్రమేనని అన్నారు. ఆరు రేట్లు తెలంగాణలో అధికంగా నమోదయ్యిందని తెలిపారు. 2024 ఇండస్ట్రియల్ గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్ రూ.2.77 లక్షలకు చేరిందని, ఇంధన వినియోగంలో 15.6 శాతం, జీఎస్టీ వసూళ్లలో 9.8 శాతం, పే రోల్ ఎన్‌రోల్‌మెంట్స్ లో 13.9 శాతం వృద్ధి రేటు నమోదైందన్నారుఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కేంద్రంగా జోను ఏడాదిన్నర కాలంలోనే రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.40వేల కోట్ల పెట్టుబడులొచ్చాయని, కొత్తగా 150 కొత్త ప్రాజె క్టులు మొదలయ్యాయని వెల్లడించారు. 51వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించినట్టు చెప్పారుఅంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్స్ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల టెక్నాలజీ, సర్వీసెస్ జోన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య మ్యానుఫాక్చరింగ్ జోన్, ఆర్ఆర్ఆర్ బయట వ్యవసాయ, గ్రామీణ ఇన్నోవేషన్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని చెప్పారు.భవిష్యత్తు తరాల కోసం ప్రణాళికలు.తాము అయిదేళ్ల కోసం ప్రణాళికలు రూ పొందించడం లేదని, రాబోయే తరాల కో సం ఆలోచిస్తున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని, ఆ దిశగానే అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్య సాధనలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన టోనీబ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎంఎస్‌ఎంఈల వాటా 10 శాతానికి పెరిగేలాదేశ ఆర్థిక వ్యవస్థకు



వెన్నెముకగా నిలిచే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్‌ఎంఈ)ల బలోపేతంపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. గత 18 నెలల్లో కొత్తగా 15 వేల ఎంఎస్‌ఎంఈలు ప్రారంభమయ్యాయని, మన జీఎస్‌డీపీలో ఎంఎస్‌ఎంఈల వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పం తో గతేడాది ప్రత్యేక పాలసీకి రూపకల్పన చేశామన్నారు.ప్రతీ జిల్లా కేంద్రంలోనూ ప్రత్యేకంగా ఎంఎస్‌ఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, వీటిల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు డా.సురేశ్‌కుమార్ సింఘాల్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్.రవికుమార్, ఉపాధ్యక్షుడు కేకే మహేశ్వరి, ఐఐటీఈఎక్స్ 2025 కన్వీనర్ విమలేష్‌గుప్తా పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ఉపకరణాలు అందజేత



అనకాపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి:జిల్లాలోని నాతవరం మండలం వైడి పేట పంచాయితీ వెన్నెలపాలెం గ్రామంలో కొరుపోలు పోతురాజు సన్నాఫ్ పోతురాజుకు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా కుడి కాలు తొలగించారు . పోతురాజుకు శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబు ద్వారా భారతీయ జనతా పార్టీ విశాఖ మెడికల్ సెల్ కన్వీనర్ రూపాకుల రవికుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ సీనియర్ నాయకులు గొంప సత్యనారాయణ మరల పోతురాజు ఆర్టిఫిషియల్ లెగ్ వాకర్ అందచేశారు.

### చిరస్మరణీయులు
## మహారాజా విక్రమ్ దేవ్ వర్మ

### ఏయూ ఉప కులపతి ఆచార్య రాజశేఖర్ నివాళి




విశాఖపట్నం, తెలుగు వెలుగు ప్రతినిధి

ఆంధ్ర విశ్వ కళాపరిషత్ కెమిస్ట్రీ విభాగం ప్రాంగణంలో గల మహారాజ విక్రం దేవ్ వర్మ విగ్రహం వద్ద వారి 156 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ ముందుగా రాజా వారి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు . అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడంలో మహారాజా విక్రమ్ దేవ్ వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు . అదేవిధంగా జైపూర్ రాజాగా ఒడిస్సాలో కూడా ఉత్కల్ యూనివర్సిటీని స్థాపించి ఆదర్శమూర్తిగా ఎందరికో నిలిచారని పేర్కొన్నారు . విక్రమ్ దేవ్ వర్మ వారి జీవితంలో ప్రజల కోసం చేసిన సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు . ఈ కార్యక్రమంలో రాజా వారి వంశీయరాలు రాజమాత మయాంక్ కుమారి దేవ్ , కుమారి లతికా దేవ్ , జి వివేక్ సిహెచ్ గిరిధర్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ , టిడిపి నాయకులు పి అమరేందర్ , విజయనగరం రాజవంశీయులు మునీష్ గజపతి రాజు , పొన్ను స్వామి , వెంకట్రావు , సాయి , మూర్తి , ఉత్కల్ సమాజ్ ప్రతినిధి ఆర్ సాహూ , రెల్లి కుల రాష్ట్ర నాయకులు ఐ వెంకటేశ్వరరావు , చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు

### కొచ్చిన్ లో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సత్కారాన్ని అందుకున్న
## సంస్కృతి తెలుగు మాస పత్రిక సంపాదకుడు శిరేల సన్యాసిరావు

విశాఖపట్నం,తెలుగు వెలుగు ప్రతినిధి

రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం కేరళ రాష్ట్రం కొచ్చిన్ లో జరిగిన 10వ వార్షికోత్సవ సభలో విశాఖ కేంద్రంగా వెలువడుతున్న సంస్కృతి తెలుగు మాస పత్రిక సంపాదకుడు శిరేల సన్యాసిరావును ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, సురవరం ప్రతాపరెడ్డి విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య వెలిదండ్ల నిత్యనందరావు, సంస్థ అధ్యక్షులు రాళ్ళపల్లి సుందరరావు, కార్యదర్శి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ 123వ ఎపిసోడ్



### :వీక్షించిన రూపాకుల రవికుమార్

విశాఖపట్నం,తెలుగు వెలుగు ప్రతినిధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 123వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది.ఈ కార్యక్రమాన్ని ఏపీ బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న ప్రధాని మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మూడు లక్షల మందితో విశాఖలో చేపట్టిన యోగాంధ్ర లో పాల్గొన్నారన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదల్కైన ఈ కార్యక్రమం ఏటేటా మరింత విస్తరిస్తోందన్నారు. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోడీ వెల్లడి%శీ%చారని తెలిపారు. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధాని మోడీ అభినందించారని చెప్పారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేయడంతో పాటు న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని మోదీ తెలిపారని అన్నారు. మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ వంటి అగ్ర నేతల ప్రసంగాలను మోడీ వినిపించారని తెలిపారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలన్నారు. ఫిట్‌నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాని సూచించారని తెలిపారని రూపాకుల రవికుమార్ చెప్పారు.

### పసుపు బోర్డును
## ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?

హైదరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి 'నిజామాబాద్‌లోని పసుపు బోర్డును జనవరి 14న కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ వర్చువల్‌గా ప్రారంభిం చారు. తిరిగి అదే బోర్డును తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రారంభించారు. కేవలం ప్రచారం కోసమే బీజేపీ నేత లు బోర్డును మళ్లీ మళ్లీ ప్రారంభిస్తున్నారు. కనీసం బోర్డు సొంత భవనమైనా లేదుబీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయ డం ఎంతవరకు సమంజసం? బోర్డుకు కేంద్ర బడ్జెట్‌లో రూపాయైనా విదిల్చకుండా ప్రారంభోత్సవాల వల్ల ఏమిటి ప్రయోజనం? తెలంగాణలో అవినీతి పాలన నడుస్తున్నదని అమిత్‌షా వ్యాఖ్యలు చేశారు. అదే నిజమైతే సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై ఎందుకు విచారణ జరిపించడం లేదు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం 'ఎక్స్'లో నిలదీశారురేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏటీఎంలా మారిందని హోం మంత్రి అమిత్‌షా ఆరోపిస్తున్నారని, ఆ అవినీతి లెక్కలు తేల్చేందుకు సీబీఐ, ఈడీతో ఆయన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌ని ఒంటరిగా ఎదుర్కోలేకనే.. సీఎం రేవంత్‌రెడ్డిని బీజేపీ పావుగా వాడుకుంటున్నదని విమర్శించారు. ప్రధాని మోదీ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ–, సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ వసూలుచేస్తున్నారని ఆరోపించబీజేపీకి దమ్ముంటే సీఎం అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, అవినీతి లెక్కలు తేల్చాలని సవాల్ విసిరారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వారిలో ఇద్దరు కేంద్రమంత్రులని.. ఇంతమంది ఉండి కూడా.. రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకైనా జాతీ య హోదా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారుకనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీనైనా తీసుకురాలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని నాలుగు కోట్ల ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల పేరుతో జల దోపిడీకి సిద్ధమవుతున్నా, తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్నా బీజేపీ ఎంపీల్లో స్పందన లేదని దుయ్యబట్టారు. కేంద్రం కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నదని, కానీ.. దాని నిర్వహణ బాధ్యతలను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ ప్రయత్నాలను విరమించుకోవాలని హితవు పలికారు.

## దైవారాధన చేసే ప్రతీ ఒక్కరికీ సత్ఫలితాలు


### మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య

పాత తెలుగు వెలుగు ప్రతినిధి: నిష్కల్మషమైన మనస్సుతో నిత్యం దైవారాధన చేసే ప్రతీ ఒక్కరికీ సత్ఫలితాలు సంప్రాప్తిస్తాయని కానీ మనం చేసే ప్రతీ పని నిస్వార్థంగా సహృదయంతో పరుల ఉన్నతిని కాంక్షించే విధంగా ఉండాలని అప్పుడే మన ఉన్నతికి ఆ దైవం కరుణాకటాక్షాలు సంప్రాప్తిస్తాయని వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గాజువాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోనున్న కణితి ఈ సేవ ప్రాంగణంలో దేవీ ఉపాసకులు ఇరగవరపు వెంకట వాసు స్వామి పండితుల పర్యవేక్షణలో వెంకట హరీష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి అమ్మవారి నవరాత్రుల మహోత్సవాలను పురష్కరించుకుని శ్రీ అమ్మవారికి నవరాత్రి హోమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి వెంకట్రామయ్య హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఆషాడం మాసంను వేద మాసం అని కూడా అంటారని ఎంతో విశిష్టతను



సంతరించుకున్న ఈ ఆషాఢ మాసంలో వచ్చే వారాహి నవరాత్రులకు ప్రత్యేకమైన విశిష్టత ఉన్నదని తెలిపారు.ఈ విద్యా సంప్రదాయాల మనకు నాలుగు రకాలుగా నవరాత్రులు ఉన్నాయి వాటిలో ఆషాడం శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రాత్రులని,వీటినే వారాహి నవరాత్రులని అంటారని ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకు ఈ నవరాత్రుల ఉత్సవాలను నిర్వాహక కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ వేడుకలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దుర్గా ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైజెస్ అధినేత ఇల్లపు రాము,వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణు బాబువైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దాలప్పలు,ముద్దపు దామోదర్,బోండా గోవిందరాజులు,సీహెచ్ అంజయ్య,గుంట్ల శ్రీను,ప్రగడ రాముతదితరులు పాల్గొని వారాహి అమ్మవారిని దర్శించుకున్నారు

## గ్రామ దేవతలను అలక్ష్యం చేయరాదు:మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య



పాత తెలుగు వెలుగు ప్రతినిధి: గ్రామ ప్రజలను నిత్యం కంటికిరెప్పలా కాపాడుతూ..మనల్ని సంరక్షిస్తున్న మన గ్రామ దేవతలను అలక్ష్యం చేస్తే..అది మన జీవన మనుగడకే ముప్పుగా పరిణమిస్తుందనిఈ విషయాన్ని ప్రతీ ఒక్కరు అవగతం చేసుకోవాలని వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య అన్నారు.జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో ఉన్న వడ్లపూడి గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి వార్షిక పండుగ మహోత్సవాలను ఆలయ కమిటీ ప్రతినిధులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు చింతలపూడి హాజరై అమ్మవారికి పసుపు,కుంకుమ,చీర,గాజులను సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ దైవారాధన వేడుకలో వైయస్సార్సీపీ సీనియర్ నేత,ప్రముఖ పారిశ్రామికవేత్తదుర్గా ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైజెస్ అధినేత ఇల్లపు రాము,వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్,బోండా గోవిందరాజులు,కర్రి నాగేశ్వరరావు,గుంట్ల శ్రీను,ఆదినారాయణ,అంజి మేస్త్రి,గ్రామ పెద్దలు భక్తులు,ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు.

### యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో
## కుట్టుమిషన్ల పంపిణీ




పెందుర్తి,తెలుగు వెలుగు ప్రతినిధి

పెద్ద జాలరి పేటలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో సర్వీస్ నౌ కంపెనీ చేయుతతో 30 మందికి కుట్టు మిషన్లు ఉచితంగా అందించారు. యూత్ ఫర్ సేవ సర్వీస్ నౌ కంపెనీ చేయూతతో ప్రతి సంవత్సరం రెండు బ్యాచుల చొప్పున మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారికి స్వయం ఉపాధి కల్పించేలా శిక్షణనిస్తున్నారు. దాంట్లో భాగంగా ఉచిత తరగతులను పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి కుట్టుమిషన్లు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ నౌ నుంచి ప్రియాంక పాల్గొని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. యూత్ ఫర్ సేవ తరపున స్వరూప మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని దాదాపు 150కి పైగా మహిళలకు శిక్షణ నిచ్చి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సాహం కలిగిస్తూ ఉచిత కుట్టు మిషన్లు అందరికీ అందజేయడం సంతోషపరిచే విషయమని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయికుమార్, విశాఖపట్నం చాప్టర్ వి. యమ్. కోఆర్డినేటర్ వివేక్, అభ్యాసిక కోఆర్డినేటర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## కూర్మావతారంలో శ్రీ జగన్నాథుడు



జిఎం వలస,తెలుగు వెలుగు ప్రతినిధి

పార్వతీపురం మన్యం జిల్లా జిఎం వలస మండలం చినమేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి గుండిచ మండపంలో ఆదివారం నాడు స్వామి వారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు తొమ్మిది రోజుల పాటు రోజుకో అవతారంలో శ్రీ జగన్నాథ స్వామి దర్శనం ఇస్తారని ఆలయ ప్రధాన పూజారి గిరిధర పాత్రో తెలిపారు. మంగళవారం నాడు హిరాపంచమి కార్యక్రమం జరుగుతుందని జులై 5న మారు రథయాత్ర జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల పాటు గుండిచ మండపంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు హరే రామ హరే కృష్ణ భజన కార్యక్రమాలు

## 50 బడుల్లో ఒక్క విద్యార్థీ చేరలె!

ఖమ్మం,తెలుగు వెలుగు ప్రతినిధి ఈ లెక్కలు విచిత్రంగా అనిపించవచ్చు...... కానీ ఇవి వాస్తవాలు.... జిల్లాలోని 50 ప్రభుత్వ ప్రైమరి పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి (2025-26) ఒక్క విద్యార్థి కూడా జాయిన్ కాలేదు...... 90 పైన పాఠశాలల్లో 0 నుండి 9 మంది మాత్రమే విద్యార్థులున్నారు.ఇదీ ఖమ్మం జిల్లాలో ని ప్రభుత్వ ప్రై మరీ పాఠశాలల పరిస్థితి....బడి బాట లాంటి కార్యక్రమాలు చేపట్టి, అధికారులు విద్యార్థులను జాయిన్ చేసుకొనే ప్రయత్నం చేసి నప్పటికి ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు మక్కువ చూపెట్టడము లేరు. కారణా లు ఏమైనా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్స్ లో జాయిన్ అయ్యే విద్యార్థుల సంఖ్య అంతం త మాత్రం గానే వుంది.వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా లో 857 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలు వున్నవి. వీటిలో ఈ నెల 27 వ తేదీ నాటికీ, 50 ప్రైమరీ స్కూల్స్ లో ఒక్క విద్యార్థి కూడా జా యిన్ కాలేదంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. దాదాపు 99 పాఠశాలల్లో సింగల్ డిజిట్ లో (0-9) విద్యార్థులు మాత్రమే జాయిన్ అయ్యారు. వీటిలో ఒక్క విద్యార్థి కూడా జాయిన్ కా నీ పాఠశాలలు - 50 కాగా, ఒకే ఒక్క విద్యార్థి వున్న పాఠశాలలు - 2ఇద్దరు విద్యార్థులున్న పాఠశాలలు - 9, ముగ్గురు విద్యార్థులున్న పాఠశాలలు-6, నలుగురు విద్యార్థులున్న పాఠశాలలు- 6, ఐదు గురు విద్యార్థులున్న ఎఠశాలలు - 9 ఈ విదంగా 0 నుండి 9 మంది వున్న పాఠశాలలు మొత్తం 99 వున్నవి.

# మన జల వనరులను మనమే కాపాడుకోవాలి

**- విద్యార్థులు పర్యావరణ హితంగా జీవించాలి.**
**- శీతోష్ణ స్థితి వేడెక్కకుడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
**- ఔషధ, పండ్లు, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు నాటి పెంచాలి**
**- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం -**
**- ఎన్ జి ఒ పిలుపు**

విశాఖపట్నం,

మన జల వనరులను మనమే కాపాడుకోవాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. విజయనగరం జిల్లా ఎస్ కోట మండలం కొట్టాం ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నేతృత్వంలో జల వనరుల పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవి రత్నం మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. జల వనరులను సద్వినియోగం చేసుకోవాలని పక్కనే ఉన్న నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. శీతోష్ణస్థితి వేడెక్కకుడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఔషధ, పండ్ల జాతి, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు నాటి పెంచాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు పి విజయం రామ కుమార్



మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను కాపాడుకోవాలని కోరారు. జల వనరుల పరిరక్షణ ఆవశ్యకతనువివరించారు. శీతోష్ణ స్థితి వేడెక్కుతుందని అన్నారు. దీని నుంచి బయట పడేందుకు అధికంగా మొక్కలు నాటి పెంచాలని అడవులను కాపాడండని కోరారు. బయాలజీ టీచర్ పి. స్వప్న మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాట్లాడారు.

## వేద దివస్ వేడుకలు నేడు

పెందుర్తి,:ఆషాడ శుద్ధ పంచమి పర్వ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం(నేడు) వేద దివస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సప్త ఋషి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం మాధవ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:45 గంటల నుండి సాయంత్రం వరకు పెద్ద గొల్లల పాలెం, దువ్వాడ రైల్వే స్టేషన్ దరి నున్న వేద పాఠశాల ప్రాంగణంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. దేశంలోనే తొలిసారిగా 1,116 మంది వేద, స్మార్త పండితులు 14 వేలసార్లు శ్రీ రుద్ర పారాయణ గావిస్తారన్నారు. నాలుగు వేద శాఖలు పారాయణలో ఉంటాయన్నారు. ఆస్తిక మహాశయులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేద, స్మార్త పండితుల శాంతి ఆశీర్వచనం పొందాలని మాధవ శర్మ కోరారు.

## చెరువులను రక్షించాలి

**కూటమి పాలకులు మాట నిలుపుకోవాలి**
**నెల్లిచెరువును పరిశీలించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు**



పార్వతీపురం,: చెరువులను పరిరక్షించాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు. ఆదివారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల దాలినాయుడు తదితరులు పార్వతీపురంలో కబ్జాకు గురైన నెల్లి చెరువును పరిశీలించారు. చెరువులో పక్కా భవనాలను చూసి విస్తుపోయారు. ఈ సందర్భంగా మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న నెల్లిచెరువు కబ్జాకు గురికావడం బాధాకరమన్నారు. కళ్ళ ముందే పక్కా భవనాలు నిర్మితమవుతున్నా అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేల కోట్లాది రూపాయలు విలువైన చెరువును కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారన్నారు. ఇదే తీరు కొనసాగితే కొన్ని రోజులకు నెల్లిచెరువు కనుమరుగవుతుందన్నారు. ఇప్పటికే పార్వతీపురంలో దేవుడు బంధం బిళ్ళబంద లక్ష్మనాయుడు చెరువు, గోపసాగరం, కోదువాని బంధ, లంకెల చెరువు, తమ్మి నాయుడు చెరువు, పాత్రుడు గారి కోనేరు, బోటు వాని చెరువు ఇలా చెరువులన్నీ దాదాపు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. చెరువుల పరిరక్షణకు మాటిచ్చిన కూటమి నాయకులు తమ మాట నిలుపుకోవాలన్నారు. చెరువులు కబ్జా జరగటం వలన ఇప్పటికే పార్వతీపురంలో భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకులు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువులను రక్షించాలన్నారు. లేనిపక్షంలో తాము న్యాయ పోరాటం చేస్తామన్నారు. చెరువులు కబ్జాకు గురైన సమయంలో పనిచేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డ్ లోజనసేన టిడిపి శ్రేణుల మధ్య కోల్డ్ వార్

**మారికవలసలో మద్యం షాపులను**
**వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కిన స్థానికులు.**




మధురవాడ,: జీవీఎంసీ ఐదవ వార్డ్ పరిధిలోజనసేన టిడిపి శ్రేణుల మధ్య కోల్డ్ వార్ కు నూతనంగా వెలియనున్న మద్యం దుకాణం కారణమయ్యింది. మధురవాడ మారికవలస జంక్షన్ శారదానగర్ ప్రాంతంలో ప్రస్తుతం నడుస్తున్న మద్యం దుకాణం వలన స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నామని మళ్లీ వేరొక మద్యం షాపు కూడా ఇదే కూడలిలో అనుమతులు ఇవ్వడం అన్యాయమని మద్యం షాపులను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు జనసేన ఐదవ వార్డ్ అధ్యక్షులు దేవర శివ నాయకత్వం వహించడంఅక్కడ ప్రస్తుతం మద్యం దుకాణం నిర్వహిస్తున్న ఇంటి యజమాని టిడిపి నేత మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబుది కావడంతో కూటమి నేతలతో పాటు కార్యకర్తల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. మంచి ఉద్దేశంతో నిరసన ప్రదర్శన చేపట్టినప్పటికీఅధికార పార్టీకి అపకీర్తి తెచ్చిపెడుతుందని అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలో పాల్గొన్న నేతలకు హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో నిరసన ఫోజులిచ్చి కాస్తా ఫోటోలకు ఫోజులిచ్చి వెను తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు గుసగుస లాడుకుంటున్నారు.

## కొలువు తీరిన పురుషోత్తపురం కంఫర్ట్ హెూమ్స్ నూతన కార్యవర్గం



పెందుర్తి,:జీవీఎంసి 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలో ఉన్న "కంఫర్ట్ హెూమ్స్ "బహుళ అంతస్తుల సముదాయం 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ ప్రాంతంలో విశేష ప్రాచుర్యం కలిగిన ఈ సముదాయం పలు సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవాలతో మమేకమవుతుండడం విశేషం. ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఐ శేషుకుమార్, ఉపాధ్యక్షునిగా కె చిన్నారావు, కార్యదర్శిగా బులుసు కాళికేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ రవీంద్ర, కోశాధికారిగా కె అశ్విన్ కుమార్, సభ్యులుగా ఎవి నాగభూషణరావు, ఎన్ మహేష్, ఎస్ పరదేశి నాయుడు, టిఎన్ సత్యవర్మ, టి.నాగభూషణరావు ఎంపికయ్యారు. శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ...ఇక కాంప్లెక్స్ లో కొలువుతీరిన శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ అధ్యక్షురాలిగా కుసుమ జ్యోత్స్న వెంకట నాగజ్యోతి, ఉపాధ్యక్షునిగా ఎంవిఆర్ మూర్తి, కార్యదర్శిగా దివ్య, సంయుక్త కార్యదర్శిగా జి శ్రీనివాసరావు, కోశాధికారిగాకె శ్రీనివాస శర్మ, సభ్యులుగా వెంకటరావు, వి రాజేశ్వరి, ఎ పద్మ, సిహెచ్ వి ఎస్ ఎన్ ప్రసాద్, పి ఉమామహేశ్వరరావు, జ్యోతి, హరి శారద,జి శ్రీనివాసరావు, టి శ్రీదేవి ఎంపికయ్యారు.

## వానా కాలం -వ్యాధుల భయం



విశాఖపట్నం,:

కురుస్తున్న వర్షాలతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. నీటి నిల్వలే దోమల ఉత్పత్తికి ఆవాసాలు. ముందు జాగ్రత్త చర్యలతో రక్షణ పొందే అవకాశం ఉంటుంది. తాజాగా కురుస్తున్న వర్షాలు, వాతావరణంలో మార్పుల వల్ల వైరల్ ఫీవర్స్ ప్రబలుతున్నాయి. మరోవైపు దోమకాటు ద్వారా డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. వర్షాల కారణంగా పేరుకుపోయిన నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారుతున్నాయి. ముందు జాగ్రత్తలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వల తొలగింపు ప్రక్రియ చేపట్టడం ఎంతో అవసరం. ఈ చర్య ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా జ్వరాల బారిన పడకుండా రక్షణ పొందగలం. నీటి నిల్వలు తొలగించే ప్రక్రియను చేపట్టాల్సి ఉంది. దోమ కాటు వేసిన ఏడు రోజుల వ్యవధిలో జ్వరం వస్తుంది. ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవాలి. దానిలో మలేరియా నిర్ధారణైతే 15 రోజుల పాటు వైద్యం పొందాల్సి ఉంటుంది. మలేరియా నిర్ధారణ కాకపోతే వెంటనే డెంగ్యూ పరీక్ష చేసుకోవాలి. అది నిర్ధారణైతే వైద్యుడి సూచన మేరకు చికిత్స పొందాలి. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తో పాటు వైద్య పరీక్షలన్నీ మీకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో చేయించుకోవాలి. ఈమధ్య వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. వర్షపు నీరు ఇంటి పరిసరాల్లోని ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు, రుబ్బు రోలు తదితర వాటిలో నిల్వ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రతి చిన్న ఖాళీ వస్తువులో నీటి నిల్వలున్నా దోమల వృద్ధికి ఆవాసాలుగా మారుతాయి. వారం రోజులు దాటి నిల్వ ఉండే నీటిలో లార్వా ఏర్పడుతుంది. అది కాస్తా 12 రోజుల వ్యవధిలో వివిధ దశల అనంతరం దోమగా రూపాంతరం చెందుతుంది. దోమల కాటు ద్వారా విష జ్వరాలు ప్రబలుతాయి. ముందుగానే వీటిని నిర్మూలించాల్సి ఉంది. స్థానిక సంస్థలు ప్రతి శుక్ర, మంగళ వారాల్లో నిర్వహించే డ్రైడే కార్య క్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. దోమల ఉత్పత్తికి నిల్వ నీటి వనరులే కేంద్రాలు. వాటి తొలగింపు ఎంతో కీలకం. ఈ చర్యల్లో భాగంగా స్థానిక సంస్థల మలేరియా విభాగం ఆధ్వర్యంలో యాంటీ లార్వా ఆపరేషన్ బృందం ఇంటింటి తనికీలు చేపడతారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను గుర్తించి తొలగిస్తారు. ముఖ్యంగా ఇంట్లో వినియోగించే ఫ్రిడ్జ్, ఏసీల నుంచి వచ్చే నీటిని ప్రధానంగా గుర్తించి తొలగించాలి. ఈ ప్రక్రియను ప్రతి వారం ఎవరివారు చేపట్టడం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందగలుగుతారు. అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

-ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, మాజీ రిజిస్ట్రార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001), మేనేజింగ్ ట్రస్టీ, లయన్స్ కాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్, విశాఖపట్నం.

## మార్కెట్ వాల్యూపై ఇంటి పన్ను లెక్కింపు దుర్మార్గం

**సామాన్య ప్రజల ప్రయోజనాలు కేంద్ర బిందువుగా విధానాలు వుండాలి**
**విశాఖపట్నం అభివృద్ధి- నిధులు -సంస్కరణలు అంశంపై సదస్సు**






విశాఖపట్నం,: అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "విశాఖపట్నం అభివృద్ధి- నిధులు- సంస్కరణలు" అంశంపై సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న విశ్రాంత ఆచార్యులు సి. రామచంద్రయ్య మాట్లాడుతూ సరిగ్గా నిలబడే పునాది లేకపోయినా గాల్లోకి ఎగురుదామనే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని నగరాల్లో ఫ్లైఓవర్లు, మెట్రో రైళ్లు ఎన్ని వచ్చినా రద్దీ తగ్గదని హైదరాబాద్ అనుభవాలు తెలుపుతున్నాయని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థ మాత్రమే దీనికి పరిష్కారమని ప్రజారవాణా తీసుకొచ్చినట్లయితే రద్దీ, ప్రమాదాలు, కాలుష్యం, అసహనం వంటివి తగ్గుతాయని ప్రజా రవాణా వ్యవస్థ ప్రజల్ని ఐక్యం చేస్తుందని వ్యక్తిగత రవాణా వ్యవస్థ ప్రజల్ని వేరు చేస్తాయని మెట్రో రైళ్ళ వలన ఖర్చు ఎక్కువ ఉపయోగించుకునే ప్రజల సంఖ్య తక్కువ అని తెలిపారు. పరిశుభ్రమైన మంచినీరు అందించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని సింగపూర్ నమూనా గురించి పదేపదే వల్లించే నేతలు ఆ సింగపూర్ లో అమలవుతున్నటువంటి రవాణా మంచినీటి సదుపాయం కల్పన వంటి వాటిని ఇక్కడ అమలు చెయ్యాలని మార్కెట్ వాల్యూ మీద ఇంటి పన్ను లెక్కించడమనేది అత్యంత దుర్మార్గమైన చర్య సామాన్య ప్రజల ప్రయోజనాలు కేంద్ర బిందువుగా విధానాలు ఉండాలని ఆయన అన్నారు. జీవీఎంసీ సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి. గంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పెద్ద నగరమైన విశాఖపట్నం రాష్ట్ర విభజన తర్వాత గత పది ఏళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోగా వున్న ఐటి పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి ఉందని విశాఖపట్నానికి వెన్నెముక వంటి స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి పెడుతున్నారని రాష్ట్ర ఖజానా నుండి గత దశాబ్ద కాలంలో ఒక రూపాయి కూడా జీవీఎంసీకి ఇవ్వలేదు సరి కదా జీవీఎంసీ పన్నుల ఆదాయం 350 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాడుకొంది తప్ప జీవీఎంసీకి ఇవ్వలేదని దీంతో పాటు వృత్తి పన్నుద్వారా జీవీఎంసీకి ఏడాదికొచ్చే 60 కోట్లు ఆదాయం రాష్ట్ర బడ్జెట్లోకి తరలించుకుపోతోందని దీనిఫలితంగా నిధులు లేక అప్పులు ఊబిలోకి జీవీఎంసీ కూరుకు పోవడమే కాక ప్రజలపై మరిన్ని భారాలు పడేటట్టు ఆస్తి విలువ ఆధారిత పన్నును తీసుకొచ్చారని ఇంకా మంచినీరు మురుగునీరు వంటి వాటిని కూడా ప్రైవేటుపరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. పట్టణ పౌర సమైక్య కన్వీనర్ సిహెచ్ బాబురావు మాట్లాడుతూ యోగా దినం సందర్భంగా విశాఖపట్నం వార్తల్లోకి ఎక్కిందని ఆరోగ్యం కోసం యోగా మంచిదే కాని పట్టణ ప్రజలకు సరైన ఉపాధి పరిశుభ్రమైన మంచినీరు ఉండడానికి ఇళ్ళు లాంటివి లేకపోతే ప్రజలు ఎలా ఆరోగ్యంతో ఉంటారని అందువలన ముందు వాటి సంగతి ఆలోచించాలని ఒకప్పుడు పోస్టల్ కాలనీ బ్యాంకు కాలనీ ఎలక్ట్రిసిటీ కాలనీ వంటివి ఉండేవని వీటిని ప్రభుత్వం ప్రోత్సహించేదని ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి గృహ నిర్మాణం వెళ్ళిపోయిందని జీవీఎంసీ లాంటి స్థానిక సంస్థలను దిగజార్చి ప్రభుత్వాలు పెత్తనం చేస్తున్నాయని పౌర సేవలన్నింటిని ప్రైవేట్ పరం చేసి చార్జీలు వసూలు చేస్తున్నాయని ఇదే కొనసాగితే మునిసిపల్ కార్పొరేషన్ కాస్తా మునిసిపల్ కంపెనీగా మారుతుందని మార్కెట్ విలువ ఆధారంగా ఇంటి పన్ను వేయడం అనేది దుర్మార్గమని ఇళ్ల పట్టాలు లేనివారికి రెట్టింపు ఆస్తి పన్ను విధించబూనడం మరింత దుర్మార్గమని స్మార్ట్ మీటర్లు తేవడం ద్వారా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరుగుతాయని కరెంటు రేటు పగలు ఒక లాగా కరెంటు ఎక్కువగా వాడే రాత్రి సమయాల్లో మరింత ఎక్కువ రేటు ఉంటుందని ప్రజల జేబులు కొల్లగొట్టే పౌర సదుపాయాలను వ్యాపార వస్తువులుగా మార్చేస్తున్న పద్ధతిని

ప్రజా ఉద్యమాలు ద్వారా త్రిప్పి కొట్టాలని అలా ఉద్యమించడం ద్వారానే చెత్త పన్నును రద్దు చేయించగలిగామని కావున పౌరులంతా ఐక్యమై ఉద్యమించాలని కోరారు. జీవీఎంసీ సీపీఐ ఫ్లోర్ లీడర్ ఏ జె స్టాలిన్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కౌన్సిల్ కున్న ప్రాధాన్యత ఇప్పుడు లేదని నిర్ణయాలన్నీ ఎక్కడో జరిగి జీవీఎంసీ పై రుద్దడం జరుగుతోందని మార్కెట్ వాల్యూ ఆధారిత పన్నును కచ్చితంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారుసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సెక్రటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగర అభివృద్ధి అజెండాలో మధ్యతరగతి వారితో బాటు మురికి వాడల ప్రజల సమస్యలను కూడా అభివృద్ధిలో ప్రధాన అజెండాగా తీసుకురావాలని పోరాడితేనే హక్కులు వస్తాయని ఆయన తెలియజేశారు. వార్వా అధ్యక్షులు ఎన్. ప్రకాశరావు మాట్లాడుతూ చెత్త పన్ను, యు జి డి పన్ను వంటి వాటిపై వార్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ఉద్యమాలు గురించి తెలిపారు. నివాస్ కార్యదర్శి పిట్ట నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజల మీద మరిన్ని భారాలు వేస్తూ ప్రైవేటు వారికి దోచిపెట్టే రీతిలో జీవీఎంసీ నడుస్తోందని ప్రజలపై భారాలు పడకుండా ఉండేటట్లుగా కృషి చేయాలని అందుకు అనుగుణంగా తీసుకునే నిర్ణయాల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం చైర్మన్ పి. మధు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల మీద ఆస్తి పన్ను మీద రాబోయే కాలంలో విశాఖపట్నంలోని కలిసొచ్చే పౌర సంఘాల్ని కలుపుకొని భారీ సదస్సు నిర్వహించడం ద్వారా ప్రజల్ని చైతన్యవంతులు చేయాలని తెలిపారు. ఈ సదస్సు కు తొలుత విజ్ఞాన కేంద్రం పరిశోధనా విభాగం బాధ్యులు డాక్టర్ కె. పద్మ ఆహ్వానం పలకగా విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల ఇంచార్జ్ జి ఎస్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

## దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



గాజువాక,: చదువుతో పాటు లక్ష్యాన్ని నిర్దేశించుకొని భావి భారత పౌరులురుగా ఎదగాలని సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ కోరారు. జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాజువాక క్లబ్ ఫంక్షన్ హాల్లో ప్రతిభ పురస్కార ప్రదానోత్సవం-2025 పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘం చైర్మన్ ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మావూరి వెంకటరమణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో పురస్కారాల ద్వారా వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేవాంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక భారంతో చదువుకు దూరం కాకూడదని అటువంటి వారికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వందలాది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తరలి వచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బొమ్మన సత్యరాజ్ కుమార్,కార్యదర్శి చల్లా నాగేశ్వరరావు, మావూరి రామారావు,కాలెపు సదాశివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# ఖైదీ2లో దిల్లీకి భార్యగా ఆ స్టార్ హీరోయిన్?

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఖైదీ సినిమా ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్ గా ఖైదీ2 రాబోతుండగా, ఆల్రెడీ ఆ మూవీ కోసం ఆడియన్స్ ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నారు. అయితే ఖైదీ2 లో సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి నటించే అవకాశాలున్నట్టు వార్తలు వస్తుండటంతో ఖైదీ2 పై ఉన్న అంచనాలు ఇంకాస్త పెరిగాయిఅనుష్క ఖైదీ2 లో నటిస్తుందని వార్త అలా వచ్చిందో లేదో వెంటనే ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. ఖైదీ2లో అనుష్క దిల్లీ భార్యగా మరింత పవర్‌ఫుల్ రోల్ లో నటించనుందనే వార్త ఇప్పుడు కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఇన్ని వార్తలొస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్మాతల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వచ్చింది లేదుకాబట్టి ఖైదీ2లో అనుష్క నటిస్తుందనే వార్త ఇప్పటికైతే కేవలం ఊహాగానాలు మాత్రమే. ఖైదీ2లో అనుష్క క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉండటంతో పాటూ, ఆ క్యారెక్టర్ కేవలం సపోర్టింగ్ రోల్ లా ఉండదని మొదట్లో వార్త రాగా, తర్వాత ఆ న్యూస్ వైరలైంది. అనుష్క మాత్రమే కాదు, ఖైదీ2లో మరికొన్ని క్యామియోలు కూడా ఆడియన్స్ ను ఆశ్చర్యపరచనున్నట్టు తెలుస్తున్నాయిలోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఖైదీ2 సినిమాలో విక్రమ్, రోలెక్స్ గా కమల్ హాసన్, సూర్య కూడా జతకట్టే అవకాశాలున్నట్టు టాక్ వినిపిస్తోంది. నిజంగానే వీరంతా ఖైదీ2 లో నటిస్తే ఈ సినిమా సౌత్ ఇండియన్ సినిమాలోనే అతి పెద్ద సినిమాగా మారే అవకాశముంది. అయితే అనుష్క, కార్తీ కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోవడం ఇది మొదటిసారేం కాదుగతంలో వీరిద్దరూ కలిసి అలెక్స్ పాండియన్ లో నటించారు. ఆ తర్వాత కార్తీ నటించిన శకుని, ఊపిరి సినిమాల్లో అనుష్క స్పెషల్ క్యామియో చేశారు. ఇప్పుడు ఖైదీ2లో వీరిద్దరూ కలిసి నటిస్తే అది సినిమాకు మంచి హైప్ ను తీసుకురాగలదు. అయితే అనుష్క ఖైదీ2 చేస్తున్నారా లేదా అనేది మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు క్లారిటీ రాదు. అనుష్క ఖైదీ2 చేసినా చేయకపోయినా ఆమె కెరీర్ మాత్రం చాలా స్ట్రాంగ్ గా కనిపిస్తుంది.

# మృణాల్ రెండు పడవల ప్రయాణం!



అయితే తెలుగులో సీక్వెల్ చేయకుండానే కొత్త కథతో అజయ్‌దేవ్‌గన్ 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌ని చేస్తున్నాడు. ఇందులో అజయ్‌కి జోడీగా మృణాల్ కనిపించనుంది.%రాజమౌళి, కన్నడ రాకింగ్ స్టార్ యష్‌ల తరహాలో టీవీ సీరియల్ నుంచి వెండితెరపై ప్రత్యక్షమైన మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన మృణాల్ విభిన్నమైన పాత్రలని ఎంచుకుంటూ కథానాయికగా హిందీ, తెలుగు భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది. మాతృభాష మరాఠీలో సినిమాలు తగ్గించి కేవలం హిందీ, తెలుగు భాషలపైనే ప్రత్యేక దృష్టిపెట్టింది. తెలుగులో నటించిన తొలి చిత్రం 'సీతారామం'తో మంచి మార్కులు కొట్టేసిన మృణాల్ ప్రస్తుతం ఆరు క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తోందిఅందులో రెండు తెలుగు సినిమాలు, నాలుగు హిందీ మూవీస్. ఇందులో ముందుగా అజయ్‌దేవగన్ నటిస్తూ నిర్మిస్తున్న 'సన్నాఫ్ సర్దార్ 2' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీన్ని 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందించారు. తెలుగు హిట్ ఫిల్మ్ 'మర్యాద రామన్న' ఆధారంగా 'సన్నాఫ్ సర్దార్' రూపొందిన విషయం తెలిసిందే. అయితే తెలుగులో సీక్వెల్ చేయకుండానే కొత్త కథతో అజయ్‌దేవ్‌గన్ 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌ని చేస్తున్నాడు. ఇందులో అజయ్‌కి జోడీగా మృణాల్ కనిపించనుందియాక్షన్ కామెడీగా రూపొందుతున్న ఈ మూవీని జూలై 25న భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇందులో మృణాల్ పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది. దీనితో పాటు హిందీలో మరో మూడు సినిమాలు చేస్తోంది. హై జవానీతో ఇష్క్ హోనా హై, తుమ్ హోతో, పూజా మేరీ జాన్ వంటి సినిమాల్లో నటిస్తోంది. ఇక తెలుగులో అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చేస్తోంది. శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ అవకాశాన్ని మృణాల్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాతో పాటు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీలోనూ మృణాల్ ఠాకూర్ నటిస్తోంది.దీపికా పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా మరో హీరోయిన్‌గా కనిపించనుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ మృణాల్ ఠాకూర్ కెరీర్‌కు జాబితాలో మృణాల్ చేరుతుందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి.ండు పడవల ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్న మృణాల్ రానున్న రోజుల్లో భారీ విజయాల్ని దక్కించుకుని స్టార్ హీరోయిన్‌ల జాబితాలో చేరడం ఖాయం.

# కాంటాలాగా గర్ల్' డెత్ ఇంకా మిస్టరీనే: పోలీసులు



తాజాగా ఓ ప్రకటనలో షెఫాలి మరణానికి గల కారణం ఇంకా నిర్ధారించలేదని ముంబై పోలీసులు తెలిపారు.%నటి కం మోడల్ 'కాంటాలాగా' ఫేం షెఫాలి జరివాలా (42) ఆకస్మిక మృతి అభిమానులను కలవరపాటుకు గురి చేసిన సంగతి తెలిసిందే. ఎప్పటిలాగే ఈ మరణం వెనక ఏదైనా మిస్టరీ దాగి ఉందా? అంటూ అందరికీ అనుమానాలు కలిగాయి. మొదటగా ఆమె భర్త దీనికి కారణమా? అంటూ చాలా మీడియాలు నిరాధార కథనాలు అల్లాయి. కొందరు గుండె పోటుతో షెఫాలి మరణించారని రాసారు. అయితే ఈ మరణం వెనక కారణమేమిటో పోలీసులు తేల్చాల్సి ఉంది. పోస్ట్ మార్టమ్ నివేదిక వచ్చే వరకూ ఈ మరణం వెనక మిస్టరీ తేలదని పోలీసులు చెబుతున్నారు.తాజాగా ఓ ప్రకటనలో షెఫాలి మరణానికి గల కారణం ఇంకా నిర్ధారించలేదని ముంబై పోలీసులు తెలిపారు. తనకు గుండెపోటు వచ్చిందని గతంలో కథనాలొచ్చినా, ఈ మరణానికి కచ్చితమైన కారణం అస్పష్టంగానే ఉందని పోలీసులు చెప్పారు. ఆమె మృతదేహాన్ని కూపర్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం పంపారు.ఆమె ఎలా మరణించింది? అంటే... అంధేరిలోని తన నివాసంలో షెఫాలి విగత జీవిగా మారింది. తెల్లవారుజామున 1 గంట ప్రాంతంలో పోలీసులకు సమాచారం అందింది. ఫోరెన్సిక్ నిపుణులు, పోలీసు అధికారుల బృందం ఆమె నివాసాన్ని సందర్శించారు. ప్రస్తుతం పూర్తి దర్యాప్తు జరుగుతోంది. అయితే కుటుంబ సభ్యులు నిన్న మిడ్ నైట్ లో షెఫాలీని ఆసుపత్రికి తరలించారు.ై పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం కూపర్ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం చేస్తున్నారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలీదని పోలీసులు చెప్పారుఅస్వస్థతకు గురైన షెఫాలిని ఆమె భర్త పరాగ్ త్యాగి, మరో ముగ్గురు బెల్లేవ్ వ్యూ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అయితే ఆసుపత్రి రిసెప్షన్ సిబ్బంది ఆమె ఆసుపత్రికి చేరుకునే లోపే మరణించినట్లు నిర్ధారించినట్టు తెలుస్తోంది.

# యంగ్ హీరోతో నయన్ రొమాన్స్ కి రెడీ!



మ్యాడ్‌చిత్రాలతో సంగీత్ శోభన్ నటుడిగా ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. దీంతో సోలో హీరోగా ప్రమోట్ అయ్యాడు.%'మ్యాడ్' చిత్రాలతో సంగీత్ శోభన్ నటుడిగా ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. దీంతో సోలో హీరోగా ప్రమోట్ అయ్యాడు. ప్రస్తుతం సంగీత్ శోభన్ హీరోగా మెగా డాటర్ నిహారిక కొణిదెల తన నిర్మాణ సంస్థలో ఓ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ప్రారంభమైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. కానీ ఇంత వరకూ హీరోయిన్ ఎంపిక కాలేదుఈ నేపథ్యంలో హీరోయిన్ గా నయన్ సారికను ఎంపిక చేసారు. నయన్ ఇప్పటికే ఆయ్, క లాంటి చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. రెండు సినిమాలు మంచి విజయం సాధించాయి. దీంతో అమ్మడికి నటిగా మంచి గుర్తింపు దక్కింది. తెరపై సంగీత్-నయన్ జోడీ మెప్పించడం ఖాయమంటున్నారు. సంగీత్ పక్కన నయన్ పర్ఫెక్ట్ గా సూటవుతుందియూత్ ఫుల్ కాన్సెప్ట్ కావడంతో? ఇద్దరిలో సహజంగా ఉన్న చలా కీతనం సినిమాకు కలిసొస్తుందని చిత్ర బృందం భావిస్తుంది. కంటెంట్ ఉన్న సినిమాలకు కటౌట్ తో పనిలేదు. మంచి కథ, నటీనటుల పెర్ఫా ర్మెన్స్ సినిమాను నెక్ట్స్ లెవల్ కు తీసుకెళ్లుంది. అందుకు సంగీతం కూడా తోడైతే అదనంగా కలిసొస్తుంది. నిహారిక ఇప్పటికే నిర్మాతగా కొన్ని అటెంప్ట్ లు చేసి సక్సెస్ అయింది.ఆమెకి నిర్మాణంపై అవగాహన ఉంది. వెబ్ సిరీస్ లతో పాటు సినిమాల నిర్మాణంలోనూ భాగమైంది. ప్రొడక్ష న్ పై నాలెడ్జ్ ఉంది. ఈనేపథ్యంలో కొత్త చిత్రాన్ని పరిమిత బడ్జెట్ లోనూ పూర్తి చేస్తున్నట్లు సమాచారం. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనకెళ్ల భరణిూడా ఇందులో నటిస్తున్నారు.



# ఊ అంటారా.. కిస్సిక్.. ఒకే ఫ్రేములో పుష్ప బామలు

సౌత్ ఇండియా నుంచి వచ్చిన టాలెంట్ ఇప్పుడు నేషనల్ లెవెల్‌లో చక్కర్లు కొడుతోందివీసౌత్ ఇండియా నుంచి వచ్చిన టాలెంట్ ఇప్పుడు నేషనల్ లెవెల్‌లో చక్కర్లు కొడుతోంది. అందమైన నటనతో పాటు ఫ్యాషన్ పరంగానూ తామే ట్రెండ్ సెట్టర్లు అనేలా హీరోయిన్లు హవా చూపుతున్నారు. ఇక అలాంటి స్టార్ హీరోయిన్‌లే ఒకే ఫ్రేమ్‌లో నిలిచారు అంటే? అదే ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. %+ఉ% మోస్ట్ ఇన్ ఇన్ ఫ్లూఎన్సేల్ యంగ్ ఇండియన్స్ ఈవెంట్ గ్రాండ్ గా జరుగగా చాలామంది సెలబ్రిటీలు పాల్గొన్నారు.ఈ గ్రాండ్ ఈవెంట్‌లో పాన్ ఇండియా స్టార్ సమంత, యంగ్ సెన్సేషన్ శ్రీలీల మెరిశారు. ఇద్దరు కూడా పుష్ప సీరీస్ ఉ అంటావా.. కిస్సిక్ స్పెషల్ సాంగ్స్ తో దేశవ్యాప్తంగా క్రేజ్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక అలాంటిది వీరిద్దరూ ఒక్కసారిగా ఒకే ఫ్రేమ్‌లో దర్శనం ఇవ్వడం మరింత హైలెట్ గా నిలిచింది. వీరిద్దరూ స్టన్నింగ్ అవతారాల్లో కెమెరాకు పోజులిచ్చారుఒకరేమో బోల్డ్ బ్లాక్ అవుట్‌ఫిట్‌లో గ్లామర్ లో హైలెట్ అవ్వగా, మరొకరేమో రెడ్ బాడీకాన్ గౌన్‌లో క్వీన్ లా మెరిశారు. ఈ రీల్‌ను చూసిన నెటిజన్లు 'సౌత్ క్వీన్స్' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఫ్యాషన్ లుక్ లో అక్కడున్న వారిని సామ్ మంత్రముగ్ధులను చేసిన చేయగా, గ్లామర్ ఎక్స్‌ప్రెషన్‌తో శ్రీలీల మరింత అందంగా కనిపించింది. ఇద్దరికీ ఈ అవార్డు ఈవెంట్ హైలైట్‌గా నిలిచింది. ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయిఇక వీరిద్దరి కెరీర్ పై ఓ లుక్కేస్తే, సమంత ఇప్పటికే సిటాడెల్ తో బాలీవుడ్ లో క్రేజ్ అందుకొని రక్త బ్రహ్మాండ అనే ప్రాజెక్టును లైన్ లో పెట్టింది.

# ప్రియాంక చోప్రా పోటీగా భావించేది



ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్న టైమ్ లో తన సలహాలు, సూచనలు తీసుకుందని, అప్పుడే ఆమెతో పరిచయం ఏర్పడిందని యుక్తా ముఖి తెలిపారు.ప్రియాంక చోప్రా లో తనకు నచ్చిన విషయమేమీ లేదన్నారు మాజీ ప్రపంచ సుందరి యుక్తా ముఖి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ప్రియాంక చోప్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్న టైమ్ లో తన సలహాలు, సూచనలు తీసుకుందని, అప్పుడే ఆమెతో పరిచయం ఏర్పడిందని యుక్తా ముఖి తెలిపారు1999లో యుక్తా ముఖి ప్రపంచ సుందరిగా గెలవగా, ఆ తర్వాతి సంవత్సరంలో ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్నారు. ప్రియాంక కూడా ప్రపంచ సుందరిగా గెలిచారు. మిస్ వరల్డ్ పోటీలకు రెడీ అయ్యే క్రమంలో ప్రియాంక తనను సంప్రదించిందని, ప్రియాంక తన జూనియర్ అని, తన నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకుందని, ప్రియాంక పేరెంట్స్ కూడా తన కుటుంబ సభ్యులతో మాట్లాడి కాంపిటీషన్ కు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారని యుక్తా తెలిపారుప్రియాంక తనను ఓ పోటీలా చూసేదని, తన వల్ల ఆమె ఫేమ్ కు డేంజర్ అని భయపడిందని, ఆమెలో తనకు నచ్చిన విషయాలంటూ ఏమీ లేవని, ఇంకా చెప్పాలంటే అసలు ఈ టైమ్ లో ప్రియాంక గురించి తనను అడగటం కరెక్ట్ కాదని యుక్తా ముఖి అభిప్రాయపడ్డారు. తన సీనియర్ అయిన జూహీ చావ్లా తాను ప్రపంచ సుందరి కిరీటం గెలిచాక మాట్లాడారని, చాలా అందంగా, ఎత్తుగా ఉన్నానని తనను మెచ్చుకున్నారని చెప్పారు.ఐశ్వర్యారాయ్, సుస్మితా తనతో చాలా బాగా మాట్లాడేవారని, వారెవరూ తనను పోటీగా చూడకుండా ఎంతో మర్యాదగా మాట్లాడేవారని ఆమె వెల్లడించారు. మిస్ వరల్డ్ గా గెలిచాక యుక్తా ముఖి సినీ ఇండస్ట్రీలోకి వచ్చి పలు బాలీవుడ్ సినిమాల్లో నటించారు. నటిగా ఆమె ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ అందరికీ వచ్చినట్టు ఆమెకు తగిన ఫేమ్ మాత్రం రాలేదు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690